ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 12, మార్చి 2025 16 పేజీలు



8వ పేజీలో...

## 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



# శ్రీ చైతన్య విద్యా సంస్థలపై.. ఐటీ దాడులు

## రెండు రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న దాడులు

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:** అధిక ఫీజుల వసూలు, ఐఐటి, జెఈఈ మెయిన్స్ పరీక్షల ఎంట్రన్స్‌లు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను పిల్చి పిప్పి చేయడం, ఆయా కళాశాలల్లో ఇటీవల విద్యార్థుల ఆత్మహత్యలు కూడా పెరగడంతో శ్రీ చైతన్య విద్యా సంస్థ లపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐటి దాడులు గత రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. జిల్లాలో మంగళ వారం రాత్రి నుంచి కొనసాగుతున్న ఐటి దాడులు రెండవ రోజు బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు కూడా కొనసాగాయి. ప్రధానంగా ఖమ్మంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో గల శ్రీ చైతన్య మెయిన్ బ్రాంచ్‌తో పాటు విద్యా సంస్థల అధినేత శ్రీధర్ రెండు ఇండ్లపై అధికారులతో దాడులు నిర్వహిస్తున్నారు.

జిల్లాలోని ఉన్న కళాశాలలు, పాఠశాలలు, విద్యా సంస్థల అధినేత ఇండ్లపై ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల సమయంలో కళాశాలకు సంబంధించిన కీలక డాక్యుమెంట్లు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, పెన్‌డ్రైవ్‌లు, సిడిలు సిస్టమ్‌కు సంబంధించిన లాగిన్‌లు ఐటి అధికారులు వారి ఆదీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లాతో పాటు





2వ పేజీలో...

# వర్జీనియా సాగు ద్వారా.. రూ.50వేల కోట్ల వ్యాపారం

ఒక్క ఎన్ఎల్ఎస్‌లోనే 80 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యం
త్వరలో వేలం కేంద్రాల్లో కొనుగోళ్లు
గత ఏడాది ధరలతో పెరిగిన ప్రస్తుత క్రాప్‌సైజ్

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

వర్జీనియా పొగాకు సీజన్ ముమ్మరంగా సాగుతున్నది. మరో పదిరోజుల్లో వేలం కేంద్రాలు ప్రారంభమవుతున్నాయి. బ్యారన్లన్నీ క్యూరింగ్‌తో కళకళ్ళాడుతున్నాయి. గత సీజన్ అంటే 2023-2024 ఆర్థిక సంవత్సరంలో రైతులకు మంచి ధరలు పలకడంతో ఈ సారి క్రాప్ సైజ్ విపరీతంగా పెరిగింది. నిజానికి ఎన్ఎల్ఎస్ ఏరియాలో పొగాకు బోర్డు పెట్టుకున్న లక్ష్యం 80మిలియన్ టన్నులు కాగా, అంతకుమించి ఉత్పత్తి వచ్చే పరిస్థితి కనిపిస్తున్నది. గడచిన ఆక్షన్‌లో కిలోగ్రాము ధర రికార్డు స్థాయికి చేరినందున తోటలు విపరీతంగా వేసేశారు. ఎక్కడ ఎకరం దొరికినా వదల్లేదు. కవులు ధరలు కూడా విపరీతంగా పెరిగాయి. క్యూరింగ్‌కి బ్యారన్లు దొరక్క మొతుబరులు

2వ పేజీలో...





5వ పేజీలో...

## ఈ నెలాఖరు నాటికి ఎల్. ఆర్. ఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 11 - ప్రభాతవార్త:

మార్చి 31 నాటికి భూ క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పిం చిన ఎల్. ఆర్. ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలి

ఎస్పీ రోహిత్ రాజు

- కోర్టుడ్యూటీ ఆఫీసర్లతో ఎస్పీ సమావేశం



16వ పేజీలో...

## శ్రీ చైతన్య విద్యా సంస్థలపై ఐటీ దాడులు

(మొదటి పేజీ తరువాయి..)

రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యా సంస్థలకు చెందిన పాఠశాలలు, కళాశాలలు నెలకొల్పడం సరైన సౌకర్యాలు కల్పించకపో వడంతో పాటు అధికంగా ఫీజులు వసూలు చేస్తుందన్న ఆరోపణలపై ఫిర్యాదులు అందడంతో ఈ దాడులు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వసూళ్లు చేస్తున్న ఫీజులకు ప్రభుత్వానికి చూపుతున్న లెక్కలకు పొంతన లేకపోవడం విద్యా సంస్థల నిర్వహణకు కొన్ని ప్రాంతాల్లో భవనాలు నిర్మించుకోవడం కొనుగోలు చేయడం తదితర వాటిపై ఐటి అధికారులు దృష్టి సారించి విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. కళాశాలలు, అధినేత ఇండ్లపై ఏకకాలంలో దాడులు చేసిన అధికారులు పోలీస్ బందోబస్తుతో పాటు ఎక్కడికక్కడ గేట్లను మూసివేసి ఆయా సంస్థలు ఇండ్లలోని ఉన్న వారిని బయటకు వెళ్లనీయకుండా బయట వ్యక్తులు లోనకు రానీవ్వకుండా గేట్లు మూసివేసి ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర రాజదాని హైద్రాబాద్ తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ విద్యా సంస్థకు అధిక మొత్తంలో బ్రాంచ్‌లు ఉండటం ఏడాదికి ఏడాది విద్యా సంస్థలు పెరగడం ఫీజుల వసూళ్లు కూడా అధికంగానే ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి వీటితో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని 185 బ్రాంచ్‌లతో ఈ విద్యా సంస్థ హైద్రాబాద్ ఖమ్మం కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తుందని అందిన సమాచారంతో దాడులు జరుగుతున్నాయి. చైతన్య విద్యా సంస్థలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రైవేటు విద్యా సంస్థల యజమానులు తమ ఇండ్లకు తాళాలు వేసుకొని ఎక్కడికి అక్కడ గుట్టు చప్పుడుగా వ్యవహారిస్తున్నారు. ఎప్పుడు ఏ సమయంలో తన విద్యా సంస్థలపై దాడులు జరుగుతాయనే భయంతో మరికొన్ని విద్యా సంస్థలు లెక్కలు సరిచేసుకొనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే రాత్రి నుంచి దాడులు చేస్తున్న ఐటి అధికారులు విద్యాసంస్థల నిర్వహణతో పాటు ఆయా కళాశాలల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్న సిబ్బంది సైతం విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విచారణలో ఐటి అధికారులు పలు కీలకమైన డాక్యుమెంట్లను స్వాదీనం చేసుకొని సంస్థలకు వస్తున్న ఆదాయం ఖర్చులు ప్రభుత్వానికి చెల్లిస్తున్న ఐటి తదితర వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# వర్జీనియా సాగుద్వారా రూ.50 వేల కోట్ల వ్యాపారం

### ఒక్క ఎన్ఎల్ఎస్‌లోనే రూ. 50వేల కోట్లకు పైగా వ్యాపారం :

వర్జీనియా పొగాకు ఉత్పత్తి విభాగంలో ఎర్రచెక్కు నేలల్లో పండే ప్రాంతాన్ని ఎన్ఎల్ఎస్ గా వర్గీకరించారు. ఎన్ఎల్ఎస్ అంటే నార్దరన్ లైట్ సాయల్స్., ఉత్తరాంధ్ర తేలిక నేలలు అని తెలుగులో పిలుస్తారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి జిల్లాలోని కొంత భాగం, అలానే గుంటూరు, కృష్ణ, భద్రాద్రి జిల్లాలోని అశ్వారావుపేట, దమ్మపేట, ముల్కలపల్లి మండలాల్లో పండే వర్జ్జినియా ఉత్పత్తి అంతా ఈ ఎన్ఎల్ఎస్ పరిధిలోకే వస్తుంది. మళ్ళీ భద్రాచలం, ప్రస్తుతం ఏలూరు జిల్లాలో కలిసిన కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పండే పొగాకు మాత్రం బ్లాక్‌కాటన్ సాయల్ బ్లాక్‌లో ఉంటుంది. వీటికి వేలం భద్రాచలంలోనే కొనసాగుతున్నది. కాగా ఎన్ఎల్ఎస్ పరిధిలో ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లాలోని దేవరపల్లి, కొయ్యలగూడెం, గోపాలపురం, జంగారెడ్డిగూడెం-1, జంగారెడ్డిగూడెం-2, మొత్తం 5వేలం కేంద్రాల పరిధిలో మొత్తం 14వేల బ్యారన్లకు లైసెన్సులున్నాయి. ఏటా 50మిలియన్ టన్నుల పొగాకును పండించేందుకు భారత పొగాకు బోర్డు రైతులకు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇస్తుంది. కొన్ని అనివార్య కారణాలవల్ల ఈ టార్గెట్‌తో నిమిత్తం లేకుండా కూడా, కొందరు రైతులకు టార్గెట్లకు మించి ఉత్పత్తి వచ్చినసందర్భాల్లోనూ ప్రత్యేక సేల్ పర్మిట్ల ద్వారా విక్రయాలు జరుపుకునేందుకు అనుమతిని ఇస్తారు. గత సీజన్‌ను విశ్లేషిస్తే రైతులు పండించిన వర్జీనియా పొగాకుకు కిలోగ్రాముకు కనిష్ఠ-గరిష్ఠ ధర రూ.200 నుంచి రూ.300 దాకా పలికింది. వేలంలో పాల్గొన్న పలు కంపెనీలు రైతుకు అనుకూలంగా కొనుగోళ్ళు జరిపాయి. అన్ని గ్రేడుల్లోకూడా నాణ్యత ఉండడంతో బయర్లకు కూడా నష్టంకలగలేదని పొగాకు బోర్డు వర్గాలు ప్రభాతవార్తకు చెప్పాయి. ఈ గణాంకాల ప్రకారం చూస్తేకనుక ఒక్క ఎన్ఎల్ఎస్ పరిధిలోని పొగాకు ఉత్పత్తుల ద్వారా మొత్తం రూ.20వేల కోట్లకు పైగా వ్యాపారం సాగినట్లు తెలుస్తున్నది. ఈ అంకెలు కేవలం బయర్లనుంచి రైతులకు వచ్చినవి. మరి ఈ బయర్లు జరిపే అంతర్జాతీయ లావాదేవీలను చూస్తే అవెన్ని కోట్లకు చేరతాయో చెప్పక్కర్లేదు. అదొక రూ.20వేల కోట్లపైగా వ్యాపారం ఉంటుందని ఉన్నతస్థాయి వర్గాలంటున్నాయి. దీనిద్వారా 80శాతం కేంద్రప్రభుత్వానికి వస్తున్న సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ఉండనే ఉన్నది. అంతేకాదు గ్రామస్థాయి నుంచి వేలం దశదాకా ప్రత్యక్షంగాను, పరోక్షంగాను వందలాదిమంది నిరుద్యోగులకు ఉపాధికూడా దొరుకుతున్నది.



### రైతుకు పెరిగిపోతున్న ఉత్పత్తి వ్యయం :

దశాబ్దాల తరబడి సాంప్రదాయంగా సాగుతున్న ఈ వర్జీనియా పొగాకు పంట విషయంలో లాభాలతో పాటే నష్టాలుకూడా ఉన్నాయి. ఇది అంతర్జాతీయ మార్కెట్ కావడంతో ఆస్థాయిలో ఎదురయ్యే ఒడిదుడుకులతో అవస్థలు పడుతున్నారు. గడచిన పదేళ్ళతో పోల్చుకుంటే ఉత్పత్తి వ్యయం కనీసం 27శాతం పెరిగిపోయిందని, ఇది చాలా ఆందోళన కలిగించే అంశమని రైతుసంఘాలంటున్నాయి. ఈపదేళ్ళలో గిట్టుబాటు ధరల్లో మాత్రం ఆ నిష్పత్తితో సమానమైన పెరుగుదల లేదని వారు వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా కవులు రైతులు అవస్థలుపడుతున్నట్లు తెలుస్తున్నది. ఆంధ్రాలో ఎకరా భూమికి సంవత్సరానికి రూ.15వేలు కవులు ఉంటే, అశ్వారావుపేట ప్రాంతంలో మాత్రం రూ.25వేలు. ఇక పొగాకు బ్యారన్ కవులూ అధికమే. లైసెన్సులున్న యజమానులనుంచి ఉత్పత్తిదారులు సంవత్సరానికి రూ.లక్ష చెల్లించి, బ్యారన్‌ను బాడుగకు తీసుకుంటున్నారు. ఉత్పత్తులు యజమాని పేరిటనే వేలంలో విక్రయించాలి. డబ్బులు కూడా వాళ్ళకే బ్యాంకులో జమ అవుతాయి. ఇలా పరిధికి మించిన ఖర్చులు పెట్టడంతో, వేలం సమయంలో మంచి ధరలు పలుకుతున్నా అనేకమంది నష్టపోతున్నారు. బ్యాంకులు కూడా ఒక బ్యారన్‌కు సంవత్సరానికి ఏకంగా రూ.5.5లక్షల రుణాలివ్వడం కూడా మొదలైంది. దీంతో తీసుకున్న రుణాలను చెల్లించడం కష్టంగా మారింది. ఈ అధిక వ్యయాన్ని తగ్గించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామని, వ్యవస్థను గాడిలో పెట్టేందుకు రైతులంతా సహకరించాలని పొగాకు బోర్డు అధికారులు చెబుతున్నారు. అంతేకాదు.,రుణ పరిమితిని కూడా గరిష్ఠంగా ఒక్కో బ్యారన్‌కి రూ.8లక్షల దాకా మంజూరు ఇప్పించాలని కూడా బ్యాంకర్లతో సంప్రదింపులు జరుపుతున్నారు.

### జాతీయ స్థాయిలో రూ.12లక్షల కోట్ల వ్యాపారం

వర్జీనియా పొగాకు సాగుద్వారా సాలీనా దేశవ్యాప్తంగా అంతర్జాతీయ మార్కెట్‌లో 12లక్షల కోట్ల వ్యాపారం కాగా, ఇందులో మనకు 6వేల కోట్లు విదేశీమారకద్రవ్యమే. ముడి పొగాకు అమ్మకాల ద్వారా రూ.4.17 లక్షల కోట్లు, అలానే పొగాకు ఉత్పత్తుల ద్వారా తయారయ్యే వివిధ వస్తువుల ద్వారా (సిగరెట్లు వగైరా) మరో రూ.1830లక్షల కోట్ల టర్నోవర్ భారత దేశ మార్కెట్‌లో జరుగుతున్నది. అదేవిధంగా 45.07 మిలియన్ల ప్రజలు ఈ సాగు ద్వారా ఉపాధి పొందుతున్నారు. 6 మిలియన్ల రైతులు, 20మిలియన్ల శ్రామికులు, 4మిలియన్ల గ్రేడింగ్ వర్కర్లు, 8.5మిలియన్ల ప్రాసెసింగ్, మాన్యుఫ్యాక్చర్, ఎక్స్‌పోర్ట్ రంగ శ్రామికులు, 7.2మిలియన్ల ట్రేడింగ్ విభాగ నిపుణులు వర్కర్లు, ఇలా మొత్తం 45.07 బిలియన్ల మంది ఈరంగంమీద జీవిస్తున్నారు. భారత ఆర్థిక సామాజిక స్థితిగతులను అభివృద్ధిని ఇంతగా ప్రభావితం చేస్తున్న ఈ వర్జీనియా రంగంమీద 2020-2021 ఆర్థిక సంవత్సర లావాదేవీల్లో కరోనా ప్రభావం తీవ్రంగా పడింది. అన్ని కష్టాలనూ అధిగమించి, అటు పొగాకు బోర్డు, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కొనుగోళ్ళకు విఘ్నాలు లేకుండా చూడాలని రైతాంగం కోరుతున్నది.

# టేకులపల్లి కెసిఆర్ టవర్లో దారుణం

**ఏడేళ్ల బాలుడిపై లైంగిక వేధింపులు**

**తీవ్ర అస్వస్థకు గురైన బాలుడు**

**ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం**

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు**

క్రైమ్ ఖమ్మం మార్చి 11 ప్రభాతవార్త

ఏడేళ్ళ బాలుడు లైంగిక వేధింపులకు గురయ్యాడు, పద్నాలుగు ఏళ్ల బాలుడు ఈ ఘాతకానికి పాల్పడ్డాడు, ఈ మేరకు తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, ఖానాపురం హవేలీ పోలీసులు కథనం ప్రకారం వివరాలులిలా ఉన్నాయి, ఖమ్మంలోని టే కులపల్లి కెసిఆర్ టవర్లో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది, జరిగిన సంఘటనపై సదరు బాలుడు కుటుంబీకులకు తెలపడంతో పోలీసులనుఆశ్రయించారు, తీవ్ర అస్వస్థకు గురైన బాలుడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు, లైంగిక దాడి చేసిన బాలుడు పై తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అసాంఘిక కార్యక్రమాల నిర్మూలన కృషి చేయాలి

**మానవ అక్రమణరవాణా అంశంపై అవగాహన కల్పించాలి**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డిఆర్డిఓ కౌసల్యాదేవి**

*వరంగల్ కలెక్టరేట్ మార్చ్ 11 ప్రభాతవార్త:*

మానవ అక్రమ రవాణా నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుము బిగించాలని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్యాదేవి అన్నారు మంగళవారం హనుమకొండ డిఆర్డిఎ సమావేశ మందిరంలో మండల స్థాయి సిబ్బంది (సీసీ, ఏపిఎం) లకు మానవ అక్రమ రవాణా అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్య దేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా మూలాలను గుర్తించడం, ఇట్టి అంశాలపై ప్రతి కుటుంబ పరంగా ప్రతి సంఘం పరంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ద్వారా నిర్మూలించవచ్చని మానవ అక్రమ రవాణా ద్వారా లైంగిక దోపిడీ, అవయవదపిడి, శ్రామిక దోపిడీ, డ్రగ్స్ రవాణా, లాంటి అసాంఘిక కార్యక్రమాలపై తరచూ ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా మండల స్థాయి సిబ్బంది సీసీలు ఏపీఎం లతోపాటు గ్రామస్థాయిలో పనిచేస్తున్న వివోఏ లకు పిలుపునిచ్చారు. శిక్షణలో ట్రేనర్స్ ముఖ్య ఈశ్వర్ కిరణ్ కృష్ణమూర్తిలు మానవ అక్రమ రవాణా, సైబర్ ట్రాఫికింగ్, సంబంధిత చట్టాలు, మొదలగు అంశాలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారులు మునిగాల దయాకర్, భవాని, అనిత సరిత వివిధ మండలాల ఏపీఎంలు వేణు సురేష్ మహేందర్ సీసీలు గోలి కొమురయ్య సుజాత పద్మ శారద శ్రీలత రమేష్ ఏకాంబరం కటయ్య తదితరు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ

**- ప్రశాంతంగా కొనసాగుతున్న పరీక్షలు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మార్చి11 ప్రభాతవార్త :*

ఇంటర్ పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.మంగళవారం జిల్లా కేంద్రంలో గల ఏబీవీ కళాశాలలో జరుగుతోన్న ఇంటర్ పరీక్షల తీరును పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రతీరూమ్ కు వెళ్లి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాయలన్నారు.పరీక్షకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు, తాగునీటి వసతి, మెడికల్ సిబ్బందితో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో మందులను తనిఖీ చేశారు.ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని, పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీస్ బందోబస్తు మధ్య నిర్దేశిత ప్రాంతాలకు తరలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**పాల్వంచ టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని టీఎస్‌యుటిఎఫ్ పాల్వంచ మండల శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని టీఎస్ జెన్కో కాలనీలో ఉన్న లేడీస్ క్లబ్ లో పాల్వంచ మండలం ఉపాధ్యక్షురాలు పి.సత్యశ్రీ అధ్యక్షతన మహిళా చైతన్య సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా మలేరియా అధికారి పి స్పందన హాజరై మాట్లాడుతూ... మహిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై మంచి సమాచారంను అందించారు, ముఖ్యంగా మహిళలు ఎదుర్కొనే క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులను ముందుగానే పసిగట్టే విధంగా అనేక రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇంకా ఈ సమావేశంలో పాల్వంచ మండల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ పద్మలత, బి పి ఆర్ ఎల్ కుమారీలు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు వరలక్ష్మీలు పాల్గొని మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని ఆకాంక్షించారు. మహిళా హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. సిహెచ్ రమాదేవి, ఆర్ నాగమల్లేశ్వరి, ఐ దీనమ్మ, ఎస్ పీ ఆర్ కస్తూరి లను సన్మానించడం జరిగింది. ఈ సదస్సులో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి ఎస్కె పాషా, పాల్వంచ మండల అధ్యక్షులు ఏ విజయభాస్కర్, మండల మహిళా సబ్ కమిటీ కన్వీనర్ కే సువర్చల, టీఎస్ యుటిఎఫ్ నాయకురాలు ఎండి హబీబున్నీసా, జె సునీత, మంజుల, ఆస్మా, అంజని, కవితా జయలక్ష్మీ, కోటమ్మ, విజయలక్ష్మీ, తదితరులు హాజరైనారు.

# భారమవుతున్న 'పంచాయతీ..!!

**' అప్పులపాలవుతున్న కార్యదర్శులు**
**పారిశుధ్య కార్యక్రమాలకూ కటకట**
**భారంగా మారిన ట్రాక్టర్ నిర్వహణ**
**చుట్టపు చూపునకూ నోచని ప్రత్యేకాధికారులు**
**అధికారుల హుకుంతో అంతర్మథనం**
**గుర్రుమంటున్న పారిశుధ్య కార్మికులు**
**మాకు ఏం సంబంధం లేదంటున్న జిల్లా అధికారులు ఉద్యోగం ఉందని సంతోషించాలో..? ఈ ఉద్యోగం ఎందుకా..? అని బాధపడాలో**
**దిక్కుతోచని స్థితిలో ఊగిసలాట**

**కూసుమంచి, మార్చి 11 (ప్రభాతవార్త) :** పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని 41 గ్రామ పంచాయతీలలో నిధులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికే చేపట్టిన పనులకు బిల్లులురాక కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి. కనీసం పారిశుధ్య సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి కూడ పంచాయతీల్లో చిల్లిగవ్వ లేదు. సర్పంచుల పదవీ కాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలనలోకి వెళ్లిన పంచాయతీలకు ఇప్పుడు ఈ ఆర్థిక భారం పెను సవాల్ గా మారింది. పాలకవర్గాలు లేని పంచాయితీల్లో బాధ్యతల భారం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది. ప్రస్తుతం పంచాయతీ పాలనలో తామే కీలకం కావడంతో కార్యదర్శులు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. పంచాయతీల్లో పనులకు అవసరమైన నిధులు



లేక సొంతంగా ఇంకెంతకాలం ఖర్చులు భరించాలో తెలియక తల పట్టుకుంటున్నారు. ప్రత్యేక ఏర్పాట్లకు నిధులు తప్పనిసరిఈ పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు మారడంతో కార్యదర్శులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలో ప్రతి పని ఆర్థికపరమైన అంశమే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సకాలంలో నిధులు అందక ఆర్థిక ఇబ్బందులతో గ్రామపంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారు. పంచాయతీలలో నిధులు లేక కార్యదర్శులే 2 సంత్సరాల నుండి ఆర్థిక భారాన్ని మోస్తున్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులుచేసి పంచాయితీ బాధ్యత నిర్వహిస్తూ ఉన్నారు. పంచాయతీల స్థాయినిబట్టి నెలకు రూ.50 వేల నుండి లక్ష రూపాయల నిధులు అవసరం పడుతున్నాయి. గత కొంతకాలంగా ఈ భారం అంతా పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తున్నారు. పంచాయతీ కార్మికులకు కొన్ని నెలల నుంచి జీతాలు రాకపోవడంతో వారిని సముదాయించి పనిచేయించడానికి కార్యదర్శులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం జనవరి నెలాఖరులో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగియగా ప్రభుత్వం ప్రత్యేకఅధికారులను నియమించిన సంగతి తెలిసిందే. ఇతర శాఖలో కీలకంగా ఉన్న గెజిటెడ్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో వారు తీరిక దొరికినప్పుడే గ్రామాలకు వెళ్లి వస్తున్నారు. కార్యదర్శులకు





సలహాలు సూచనలు ఇవ్వడానికి పరిమితం అవుతున్నారు. ట్రాక్టర్లకు అవసరమైన డీజిల్ తోపాటు పల్లె ప్రకృతి, పనులు పారిశుధ్య నిర్వహణ, చెత్త డంపింగ్ యార్డులు, స్మశాన వాటిక, నిర్వహణ వాటర్ ట్యాంకుల క్లోరినేషన్, బాధ్యతలను పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై దృష్టిలో పెట్టుకొని పంచాయితీ నిధులను వెంటనే విడుదల చేయాలని కార్యదర్శులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి నిధులు నిలిచిపోయిన మాట వాస్తవంవేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీవో, కూసుమంచిపంచాయతీలలో ప్రస్తుతం నిధులు లేని మాట వాస్తవం. సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిననాటి నుంచి కార్యదర్శులే పాలన నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం తాగునీటి అవసరాలకోసం కూడా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే సంతోషం.సమన్వయం చేసుకుంటూ సాగుతున్నాం..రామచంద్రరావు, ఎంపీవో, కూసుమంచిపంచాయతీలలో నిధులు లేనిమాట వాస్తవం, ప్రభుత్వంనుంచి నిలిచిపోయిన మాటా వాస్తవమే. చిన్నచిన్న సమస్యలను అధిగమించేందుకు ప్రస్తుతం కార్యదర్శులే ఖర్చులు భరిస్తున్నారు. నిర్వహణ అనేది భారంగానే ఉంది. అయినా వేసవి కాలంకాబట్టి సమన్వయం చేసుకుంటూ సాగుతున్నాం.

## మహదేవపూర్ లో గంజాయి పట్టివేత

**మహాదేవపూర్, మార్చి 11, ప్రభాతవార్త** మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి గ్రౌండ్ సమీపంలో నిషేదిత గంజాయిని సరఫరా చేస్తూ, తాగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తన సిబ్బందితో యుక్తంగా గవవర్నమెంట్ డిగ్రీ కాలేజి పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ చేస్తుండగా సుమారు 11:30 గంటలకు అనుమానాస్పదంగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ స్ప్లెండర్ ప్లస్ బైక్ మీద డిగ్రీ కాలేజి గ్రౌండ్ కి వస్తుండగా మహాదేవపూర్ ఎస్సై వెంటనే అట్టి వ్యక్తిని ఆపి,మోటార్ సైకిల్ ను తనిఖీ చేయగా అట్టి మోటార్ సైకిల్ ట్యాంక్ కవర్ యందు గల సంచిలో ఒక నలుపు రంగు కవర్ దొరికినట్లు పేర్కొన్నారు. దానిని పంచుల సమక్షములో తెరిచి చూడగా దానిలో ఎండిపోయిన గంజాయి దొరికినట్లు తెలిపారు. అట్టి వ్యక్తి పేరు షేక్ లుక్మన్ మహాదేవపూర్ అని అతనికి మహారాష్ట్ర కు చెందిన అహేరి తాలుక, ఆళ్లపల్లి గ్రామంలోని మామాజి అను వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి, అతను కొంచెం తాగుతూ, మిగిలినది, తెలిసిన వాళ్ళకు అమ్మేవాడని తెలిసిందన్నారు. అట్టి గంజాయి యొక్క బరువు (625) గ్రాములుగా ఉందన్నారు. వెంటనే ఎస్ఐ అట్టి బైక్ ను మరియు గంజాయిను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి, విచారణ అనంతరం అట్టి వ్యక్తిని కోర్టు ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు యువత మత్తు పదార్థాలైన గంజాయికి అలవాటు పడి తాగవద్దని, ఒకవేళ తాగినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని, యువత బాగా చదువుకొని, మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు,.

# నేరాలు-దారుణాలు

## ముగ్గురు వ్యక్తుల నుంచి గంజాయి స్వాధీనం,,

**క్రైమ్ ఖమ్మం మార్చి 11 ప్రభాతవార్త :** ముగ్గురు వ్యక్తులు మంచి 300 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటనఇది, పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడవ టౌన్ ఇన్స్పెక్టర్ దోమల రమేష్ కథనం ప్రకారం వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు చరవాణిలు, రూ 7500 నగదు స్వాధీన పరుచు ఉన్నామని పేర్కొన్నారు.

## ఖమ్మంలో అవినీతి నిర్మూలన శాఖ కొరడా

**లైసెన్స్ జిరాక్స్ కాపీ కోసం లంచం డిమాండ్**
**రెడ్ హ్యాండ్‌గా పట్టుబడ్డ సోమ్లు**

**క్రైమ్ ఖమ్మం మార్చి 11 ప్రభాతవార్త** అవినీతి అంతం ,ప్రతి ఒక్కరి పంతం పేరిట వారం రోజులపాటు అవినీతి వారోత్సవాలు నిర్వహించారు, ప్రజల్ని చైతన్యపరిచి అవగాహన కల్పించారు, ప్రతినిత్యం ఏదో ఒక చోట చిన్న పెద్ద తార తమ్య భేదం లేకుండా పట్టుబడుతూనే ఉన్నారు, లంచం ఎంత చిన్నదైనా అందినవరకే చాలు అన్న తృప్తి చివరకు రూ 1500 కక్కుర్తి పడి రెడ్డి హ్యాండ్ గా పట్టుబడ్డాడు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి విచ్చలవిడిగా పేరుకు పోయింది, ఒకవైపు ప్రభుత్వం జీతం తీసుకుంటూ మరోవైపు చిన్నాచితక పనికి కూడా చేయి చాపుతున్నారు, ఖమ్మం నగరంలో ని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపర్నెంట్ కార్యాలయంలో మంగళవారం ఏసీపి అధికారులు రెక్కీ నిర్వహించారు, ఈ కార్యాలయంలో సీనియర్ స యకుడుగా విధులు నిర్వహిస్తున్న భూక్య సోమ్లా లైసెన్స్ జిరాక్స్ కాఫీ ఇవ్వడానికి చేయి చాపాడు, ఖమ్మం అవినీతి నిరోధక శాఖ ఏసీపి వై రమేష్ సమక్షంలో సదరు వ్యక్తి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు, దీంతో ఏసీపి చిక్కిన అతడ్ని అదుపులో తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## 108 అంబులెన్స్ డెమో నిర్వహించిన సిబ్బంది



**పాల్వంచ క్రైం, మార్చి 11 - ప్రభాతవార్త:** ఎం.సి.హెచ్ నందు ఉన్నటువంటి నియోనటల్ అంబులెన్సు వాహన సిబ్బంది ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్ ఆదేశాల మేరకు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డెమో నిర్వహించడం జరిగింది. నవ జాత శిశువులకు మరియు చిన్న పిల్లలకు కావలసిన అన్ని రకాల పరికరాలు, సదుపాయాలు, నియో నటల్ అంబులెన్సు నందు ఏర్పాటు చేయటం జరిగిందని పరికరాల పనితీరును ఆసుపత్రి సిబ్బందికి అందరికీ వివరించడం జరిగినది.కావున 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొగలరని తెలియ జేయడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ దేవేందర్, ఆసుపత్రి సిబ్బంది, మరియు జిల్లా సమన్వయ కర్త ఆలేటి ప్రణయ్ కుమార్ నియోనటల్ సిబ్బంది ఈ.ఎం.టి అశోక్ పైలెట్ రవికుమార్ పాల్గొన్నారు,

## జిల్లా జానపద నూతన కమిటీ ఏర్పాటు



**పాల్వంచ టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఈరోజు జానపద రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జానపద నూతన కమిటీని ఏర్పాటు చేయడమైనది. అధ్యక్షులు షేక్ భాషా, ప్రధాన కార్యదర్శిగా డబ్బు రాము, కోశాధికారిగా షేక్ ఖాసిం నియమించడం జరిగింది.

# సీతారామ ప్రాజెక్టునీళ్లు ముందుభద్రాద్రి జిల్లాకి ఇవ్వాలి

**-ఆ తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకుపోవాలి**
**-జిల్లాకి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

సీతారామ ప్రాజెక్టు నీళ్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులు, నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్లాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం బి నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చ మాట్లాడుతూ .. సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకుపోవడం నికి తాము వ్యతిరేకం కాదు అని అన్నారు . కానీ భద్రాద్రి జిల్లాకు అన్యాయం చేసి ఖమ్మం జిల్లాకు నీళ్ళు తీసుకెళ్తాము అంటే చూస్తూ ఊరికినేది లేదు అని హెచ్చరించారు. అశ్వాపురం మండలం తుమ్మలచెరువు, సుజాతనగర్ మండలం సింగభూపాలెం చెరువు, ములకలపల్లి మండలం పూసుగూడెం లిఫ్ట్ ద్వారా ఆ మండలంలో ఉన్న చెరువులు వాగులు, చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి, జూలూరుపాడు దమ్మపేట, అశ్వరావుపేట మండలాలలో అన్ని చెరువులు మరియు బూర్గంపాడు మండలం దోమల వాగు వంటి చెరువులు నింపిన తర్వాతనే ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకువెళ్లాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు . అశ్వాపురం మండలం కుమ్మరి గూడెం దగ్గర కడుతున్న సీతారామ ప్రాజెక్టు పూర్తికాకుండానే



కాలువలకు నీళ్లు విడుదల చేసినట్టుగా అధికారులు మంత్రులు చెబుతున్నారని మరి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు? ప్రాజెక్టు పూర్తి కాకుండా ఇప్పుడు కాల్వల్లో నిల్వ ఉన్న నీళ్లను విడుదల చేసి ప్రాజెక్టు పూర్తి అయినట్టుగా కాలువలకు నీళ్లు ఇచ్చి రైతులని ఆదుకుంటున్నట్టుగా ప్రభుత్వం రైతులను, ప్రజలను మభ్యపెడుతున్నదని వాస్తవ విషయాలను ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న నీటి వనరులను సరిగా సద్వినియోగం చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. వాస్తవంగా దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం సిపిఎం ఎన్నో పోరాటాలు చేసిందని, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహాప్రస్థానం పాదయాత్ర సాగిందని తద్వారా జిల్లాలోని అన్ని ప్రాంతాలకు నీళ్లు సమానంగా ఇవ్వాలనే సదు ఉద్దేశంతో ఆనాడు యాత్ర సాగిందని అన్నారు. ఆనాడు ఉన్నటువంటి డిజైన్లను అన్నిటిని మార్చి కొన్ని ప్రాంతాలకు అన్యాయం చేసి కొన్ని ప్రాంతాలకు మేలు చేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైనది కాదని అన్నారు. వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు గారు వారి యొక్క అనుభవ నైపుణ్యాన్ని ఉపయోగించి ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకు వెళుతున్నారని, మరి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అయితే ఖమ్మం జిల్లా వాళ్లను సంతృప్తి పరచాలని తుమ్మల ఆరాటం ప్రజలకు వివరించాలని కోరారు. చిత్తశుద్ధితోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని చెరువులలో సీతారామ ప్రాజెక్టు నీళ్లను నింపి తర్వాతనే ఖమ్మం జిల్లా వాసులకు నీళ్లు ఇవ్వాలని ఆ రకమైనటువంటి చర్యలు తీసుకుంటే తమకు ఎటువంటి అభ్యంతరం లేదు అని అన్నారు.సమావేశం లో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు,పి సంతోష్ కుమార్,డి.లక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ లీలావతి, జీవనజ్యోతి, కే రమేష్, అజయ్ కుమార్, భూపేంద్రా, కోరాడ శ్రీనివాస్ పాల్గొన్నారు.




## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**-ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్**

భద్రాచలం, ప్రభాతవార్త :

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్ ఆటోడ్రైవర్లను హెచ్చరించారు. మంగళవారం పట్టణ ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ ఆధ్వర్యంలో ఆటో యూనియన్‌లకు ఏఎస్పీ కార్యాలయంలో పలు సూచనలు చేశారు. ఆటో డ్రైవర్‌లు మద్యం త్రాగి నడుపడం వలన ఆటోలో ప్రయాణించే వారి ప్రాణాలకే కాకుండా ఎదుట వచ్చే వారికి కూడా ప్రమాదం సంబవిస్తుందనని, కావున మద్యం సేవించి వాహనలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పకుండా వారి యొక్క యూనిఫాంలను ధరించాలని, ప్రయాణికుల వద్ద నుంచి అధిక చార్జీలు వసూలు చేసే ఉపేక్షించేది హెచ్చరించారు. ఆటోలో అనుమానాస్పందంగా ఎవరైనా ఎక్కితే పోలీసులకు సమాచారం కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## చింతాలక్ష్మినగర్ మౌలిక సదుపాయాల కల్పనకు ఐటిడిఏ పిఓకు వినతి

బూర్గంపహాడ్ ,మార్చి 11,ప్రభాతవార్త:

బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలోని చింతా లక్ష్మినగర్ గ్రామానికి త్రాగునీరు, రహదారులు విద్యుత్ సౌకర్యం లాంటి మౌలిక సదుపాయాలు కల్పనకు ఐటిడిఏ స్పందించాలని కోరుతూ భద్రాచలం డివిజన్ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ లో ఐటిడిఏ పిఓ బి రాహుల్ (ఐఏఎస్)కి సమస్యల తో కూడిన వినతి పత్రాన్ని అందజేసినట్లు భద్రాచలం డివిజన్ ప్రధాన కార్యదర్శి సున్నం భూలక్ష్మి విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరి వరద ముంపు బాధితుల కుటుంబాలకు చెందిన గిరిజనులు మరి కొంతమంది గిరిజనేతర పేద ప్రజలు బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలోని సీతారామ ప్రాజెక్టు కాలువ పక్కన ప్రభుత్వ ఖాళీ స్థలంలో గుడిసెలు వేసుకుని సుమారు వంద కుటుంబాలకు పైగా నివసిస్తున్నాయని. త్రాగునీరు విద్యుత్ రహదారి సౌకర్యం లాంటి మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. ఈ విషయమై పలు సందర్భాలలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు కూడా వినతి పత్రాలు అందజేసి ఉన్నామని ఇప్పటివరకు ఎలాంటి ప్రగతి లేదని ఆమె వాపోయారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ గ్రామ అభివృద్ధికి సహకరిస్తారని హామీ ఇచ్చి ఉన్నారని గుర్తు చేశారు ఇప్పటికైనా ఐటీడీఏ అధికారులు స్పందించి ఎక్కువమంది గిరిజనులు ఆదివాసీలు నివసిస్తున్న చింతా లక్ష్మీ నగర్ గ్రామానికి త్రాగునీరు విద్యుత్ రహదారి సౌకర్యం కల్పించాలని,అర్హులైన గిరిజన గిరిజనేతర నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనిఆమె కోరారు ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు డివిజన్ కమిటీ సభ్యురాలు కృపారాణి, బండ్ల కమలమ్మ సోడే అచ్చమ్మ,గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా తదితరులు పాల్గొన్నారు.



## మోడల్ స్పోర్ట్స్ పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థుల నుంచి ధరఖాస్తుల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

భద్రాచలం, ప్రభాతవార్త :



2025 - 26 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు), కచనపల్లి (బాలికలు) మరియు వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోవేనపల్లి, హైదరాబాదు నందు 05 తరగతి ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలకు భద్రాద్రి కొత్తగూడెం మరియు జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి ప్రవేశములకు ఎంపిక డివిజన్ స్థాయి నందు ఈనెల 16 మార్చి 25 నుండి 18 మార్చి 25 వరకు, జిల్లాస్థాయిలో 26 మార్చ్ 25 నుండి 28 మార్చ్ 25 వరకు జరుగునని అన్నారు. కావున 05 తరగతి నందు ప్రవేశం కొరకు 31 8 2025 నాటికి 9 నుండి 11 సంవత్సరంల వయసు కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు అన్ని ధ్రువీకరణ పత్రములతో 11 మార్చి 2025 నుండి 17 మార్చి 2025 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు మరియు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి నందు సమర్పించి ఎంపిక కొరకు డివిజనల్ స్థాయి నందు ఈనెల 16 నుండి 18 వరకు జరుగు ఎంపికలలో హాజరుకావాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయి ఎంపికలలో బ్యాటరీ టెస్ట్ (9 అంశముల) నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 26 మార్చి 2025 నుండి 28 మార్చ్ 2025 వరకు తుది ఎంపికలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఎంపికల కొరకు తదుపరి సమాచారం కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా మరియు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, భద్రాద్రి జిల్లా ప్రధానో పాధ్యాయులను సంప్రదించాలని ఆయన అన్నారు. కావున సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఇట్టి విషయాన్ని గమనించి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికులకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు.

## ఐ ఎన్ టి యు సి క్యాలెండర్ ఆవిష్కరణ

సారపాక, మార్చి 12 ప్రభాతవార్త:

సారపాక ఐ టి సి పి ఎస్ పి డి భద్రాచలం పేపర్ బోర్డు కర్మాగారంలో ఐ ఎన్ టి యు సి నూతన క్యాలెండర్ 2025 ను యూనిట్ హెడ్ శైలందర్ సింగ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం 2025 లో కూడా కార్మిక సోదరులందరూ భద్రత పాటిస్తూ కంపెనీ ముందుకు సాగాలని ,ఈ సంవత్సరం మన ఈ కంపెనీ అభివృద్ధి చెంది 8వ ప్లాంట్ ఇక్కడే మన భద్రాచలంలో త్వరగా ప్రారంభించే విధంగా యూనిట్ హెడ్ శైలందర్ కార్పొరేట్ స్థాయిలో చర్చించాలని కోరుకుంటున్నా అన్నారు. అదేవిధంగా జరగబోయే 14 వేతనం ఒప్పందం కూడా కార్మికులందరికి ఆమోద యోగ్యంగా ఉండేవిధంగాచూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ హెడ్ శ్యామ్ కిరణ్ ఐఎన్టియుసి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గొనె రామారావు. యారం పిచ్చిరెడ్డి. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ , ఐ ఎన్ టి యు సి కార్మిక నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## యాక్సిడెంట్ కేసులో ముద్దాయికి జైలుశిక్ష, జరిమానా

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

అతివేగంగా, అజాగ్రత్తగా టాటా ఏసీ ట్రాలీని నడుపుతూ ఒక వ్యక్తిని గుర్తించిన కేసులో ముద్దాయికి ఒక సంవత్సరం మూడు నెలలు జైలు శిక్ష, రూ.1500ల జరిమానాను భద్రాచలం జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి వి.శివనాయక్ మంగళవారం విధించారు. బూర్గంపహాడ్ పోలీసు క్రైమ్ నెంబర్ 208/2016న కేసు నమోదు చేయగా అది కోర్టు కేసు సీసీ నెంబర్ 725/2016గా కోర్టులో నడుస్తుంది. ఈ తరుణంలో న్యాయమూర్తి శివనాయక్ తుదితీర్పును వెలువరించారు. ప్రస్తుత ప్రాసిక్యూషన్ ఏపీపీ శ్రీనివాస్ విధించారు.

# దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై అపోహలు వద్దు..

**- దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి..**

**- మీసేవ కేంద్రాలలో అదనంగా రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 11 – ప్రభాతవార్త:





దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు జారీపై ఎటువంటి అపోహలు వద్దు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, మీసేవ కేంద్ర నిర్వాహకులకు యూనిక్ డిసబిలిటీ ఐడి కార్డ్ (యూడీఐడీ) జారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై ఎన్నో రకమైన అపోహలు కలిగి ఉన్నారని, వాటిని నివృత్తి చేయడం కోసమే ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగులకు ఇకపై సదరం సర్టిఫికెట్ల జారీ విధానం ఉండదని, వారికి యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యులు ధ్రువీకరించిన వైకల్య శాతం సర్టిఫికెట్‌ను, దివ్యాంగుల పూర్తి వివరాలను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. యూడీఐడీ కార్డులు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల చిరునామాకు చేరుతాయన్నారు. ఈ కార్డు కోసం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందన్నారు. పూర్వం సదరం ద్వారా 8 రకాల వైకల్యాలకు మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు యూనిక్ డిజబులిటీ ఈ కార్డు ద్వారా 21 రకాల వైకల్యాలకు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ యూనిక్ డిజేబులిటీ ఐడి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి 5 సేవలు అందుబాటులో ఉన్నాయని, దానిలో 1)కొత్తగా యుఐడిఐ కార్డు దరఖాస్తు, 2) పాత సదరం కార్డు ఉండి యుఐడిఐ కార్డ్ కొరకు దరఖాస్తు చేసుకోవడానికి, 3) కార్డు పోయిన వారు తిరిగి దరఖాస్తు చేసుకోవడం, 4) కార్డుల్లో తప్పులు సరి చేయడం మరియు 5) వివిధ కారణాల వల్ల సర్టిఫికెట్ రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు అన్నారు. ఈ యు ఐ డి ఐ దరఖాస్తు చేసుకోవడానికి పేరు, ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి, లింగము, ఫోటో, సంతకం, ఆధార్ కార్డు నెంబరు మరియు అడ్రస్ ఉచితమైన సమాచారాన్ని నమోదు చేయవలసి ఉంటుందని తెలిపారు.

ఇంతకుముందు సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు డి ఆర్ డి ఏ కార్యాలయం నందు సంప్రదించడం ద్వారా వారికి యూ డి ఐ డి నెంబర్ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్డు కావలసినవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో వివిధ అవసరాలపై వచ్చిన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని, పథకాల అమలకు వారు కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేయడం ద్వారా లబ్ది పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు స్వయం ఉపాధి పథకం, వివాహ ప్రోత్సాహక బహుమతులు, దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాలలు, విద్యార్థులకు స్కాలర్షిప్, బస్ మరియు ట్రైన్ ప్రయాణాలలో రాయితీ, దివ్యాంగులకు అందించే ఉపకరణాలు పై దివ్యాంగులకు అవగాహన ఉండాలని ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. మీసేవ కేంద్రాలన్నిటిలోను ప్రభుత్వ పథకాలు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి బస్ పాస్ ఎలా దరఖాస్తు చేసుకోవాలి అన్నిటికీ సంబంధించిన బ్యానర్లు లేదా పోస్టర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు ఇల్లందులో తమకు బిల్డింగ్ అనుమతి అడుగగా కలెక్టర్ అవసరమైనచోట ఉపయోగం లేకుండా బిల్డింగులు నిర్మించడం కంటే ఆ డబ్బును ఉపయోగించి ఒక పరిశ్రమను స్థాపించడం ద్వారా దివ్యాంగుల ఆర్థికంగా అభివృద్ధి కి ఎంతగానో తోడ్పడుతుందని ఆయన చెప్పారు. ఆ విధంగా ప్రణాళికల రూపొందించి తమ వద్దకు రావాలని సూచించారు. వెంటనే దివ్యాంగులందరూ తమ చప్పట్లతో కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. అలానే దివ్యాంగులు మీటింగ్లు నిర్వహించుకోవడానికి తమ పరిధిలోని రైతు వేదికలను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, మరియు వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ రామ్మోహన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు, మీసేవ కేంద్రాలు నిర్వహకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నమ్మిన ధర్మం కోసం బలిపీఠం ఎక్కిన యోధుడు...

**- త్యాగాల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి**

**- ఘనంగా సంభాజీ మహారాజ్ వర్ధంతి**





కొత్తగూడెం టౌన్, మార్చి 11 – ప్రభాతవార్త:

చత్రపత్రి సంభాజీ మహారాజ్ నమ్మిన ధర్మం కోసం తన ప్రాణాలను తృణ ప్రాయంగా త్యజించిన మహా యోధుడని, ఆయన త్యాగం మరువ లేనిదని ప్రముఖులు ఆళ్ళ మురళీ, బిజెపి జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, బిజెపి నాయకుడు మనోషర్ అన్నారు. మంగళవారం ఛత్రపతి సంభాజీ మహారాజ్ 336 వర్ధంతి సందర్భంగా కొత్తగూడెం రైల్వే స్టేషన్ సమీపంలో సంభాజీ విగ్రాన్ని కార్డు బోర్డుతో చేసిన శంభాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నేతలు మాట్లాడుతూ మొఘల్ పాలనలో అత్యంత కౄరుడు ఔరంగజేబు అన్నారు. మరాఠా సామ్రాజ్యాన్ని చేజిక్కించుకుని తద్వారా ధిక్షణ భారతంలో తన సామ్రాజ్యాన్ని విస్తారించాలనే కలను మరాఠా యోధుడు సంభాజీ మహారాజ్ ధీటుగా ఎదుర్కొని మొఘల్ పాలకులకు ముచ్చెంమటలు పట్టించిన ధీశాలి అని కొనియాడారు. శంభాజీ మహారాజ్ పరాక్రమం చూసి భయపడిన ఔరంగాజేబు నేరుగా శంభాజీని ఓడిరచలేమని తెలిసి కుతంత్రాలను రచించి ఒంటరిగా ఉన్న శంభాజీ మహారాజ్‌ను బంధీగా పట్టుకుని చిత్ర హింసలకు గురిచేసినా తాను నమ్మిన ధర్మం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. గొప్ప వీరుని గాథను చరిత్రకారులు మరుగున పడేయడం సోచనీయం అన్నారు. ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆకాంక్షించరు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాలరావు, కోనేరు చిన్ని, వై శ్రీనివాస్ రెడ్డి, కెకె శ్రీను, వాసు, ప్రసాద్, జోగు ప్రదీప్, మహేష్ కిరణ్, దిలీప్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి

**- ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తా:**

**ఎమ్మెల్యే కూనంనేనికొత్తగూడెం**

కొత్తగూడెం, మార్చి 11 – ప్రభాతవార్త:



ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టును ప్రెవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రెవేశపెడుతున్న సందర్బంగా అయన మాట్లాడుతూ... ఆర్ధిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు వుమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలుమార్లు లేఖలు అందించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు.

# ఫైనల్ లో విజేతగా నిలిచిన ఆర్.జే.ఎమ్ జట్టు

**- ఒలింపిక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, జే.బీ.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం, మార్చి 11 – ప్రభాతవార్త:

రాజేందర్ మెమోరియల్ యూత్(ఆర్. జే.ఎమ్) ఉందని జిల్లా ఒలింపిక్స్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్, జే.బీ.పీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ లు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో గత 15 రోజులుగా జరుగుతున్న భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియం లీగ్ (బి.కే.పి.ఎల్) క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఫైనల్‌తో ముగిసింది. ఫైనల్ మ్యాచ్ లో ఫ్రెండ్స్ లెవల్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 89 పరుగులు సాధించి 90 పరుగుల విజయ లక్ష్యాన్ని ఆర్.జే.ఎమ్ జట్టుపై ఉంచింది తర్వాత బ్యాటింగ్ చేసిన ఆర్.జే.ఎమ్. జట్టులోని మధు, ప్రభు చూడచక్కని షాట్లతో స్కోర్ వేగాన్ని పెంచారు. చివర్లో సాయి, చందు సిక్సర్ లతో విరుచుకుపడడంతో విజయ లక్ష్యం సునాయాసం అయింది. ఫైనల్ లో గెలుపొందిన ఆర్.జే.ఎమ్ జట్టు సభ్యులకు ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, జే.బీ.పీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కప్పును అందజేశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు 2 ఓవర్లు వేసి 3 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసిన కుమార్ అందుకున్నాడు. ఈ సంధర్భంగా కామేష్, యుగంధర్‌లు మాట్లాడుతూ... రాష్ట్ర నలుమూలల జరుగుతున్న క్రికెట్ పోటీల్లో ఆర్.జే.ఎమ్. జట్టు పాల్గొంటూ విజయాలను తన ఖాతాలో వేసుకోవడం అభినందనీయమన్నారు. క్రికెట్ జట్టులో 11మంది క్రీడాకారులు సమిష్టిగా ఆడినప్పుడే అవతలి జట్టును ఓడించి విజయం సాధిస్తారని అన్నారు. గత 15 రోజులుగా నిర్విరామంగా పోటీలు జరుగగా ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా తోడ్పాటు అందించిన అన్ని జట్లకు, టోర్నమెంట్ నిర్వాహకులు హరీష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒలింపిక్స్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, బండి భాస్కర్, మండల శీను, లింగేష్, పొన్నం అజయ్, శివ, కిరణ్, మేకల శేఖర్, వినయ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెలాఖరు నాటికి ఎల్. ఆర్. ఎస్ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 11 - ప్రభాతవార్త:**

మార్చి 31 నాటికి భూ క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎల్. ఆర్.ఎస్ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఎల్.ఆర్. ఎస్ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయ సమావేశ మందిరంలో టౌన్ ప్లానర్ లు, లే అవుట్ రైటర్ లు, బిల్డర్లతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2020 తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్నవారు జిల్లాలో 5488 మంది ఎల్. ఆర్.ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, కానీ ఇప్పుడు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు కేవలం 400 మంది మాత్రమే ముందుకు వచ్చి డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల ద్వారా నోటీసులు జారీ చేసినప్పటికీ ఫోన్ నెంబర్లలో తేడాలు, చిరునామాల్లో తేడాలు ఉండటం వల్ల అవి ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారికి చేరడం లేదన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో 2,112 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని ఆయన తెలిపారు. లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం, అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్. ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు



కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు ఆక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్.ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ లు ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో సబ్ రిజిస్టర్ వేణుమాధవ్, కొత్తగూడెం, పాల్వంచ టౌన్ ప్లానింగ్ ఇంజినీర్ లు, బిల్డర్లు లేఔట్ ప్లానర్లు తదితరులు పాల్గొన్నారు.




# ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన డిఎంహెచ్ఓ

**చంద్రుగొండ/అన్నపురెడ్డిపల్లి ప్రభాతవార్త:**



ఉమ్మడి మండలంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను మంగళవారం చంద్రుగొండ. మరియు ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సందర్శించి ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను పరిశీలించారు రికార్డులను రిజిస్టర్ లను తనిఖీ చేసినారు . ఆరోగ్య కేంద్రాలలో అందుతున్న సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఉన్నటువంటి ఉప కేంద్రాల సిబ్బందితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు ఉప కేంద్రాల వారిగా అందుతున్న సేవలు గూర్చి సమీక్ష నిర్వహించారు ముఖ్యంగా ఫిబ్రవరి 22 నుండి మార్చ్ 31 వరకు ప్రత్యేక అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్( స్పెషల్ డ్రైవ్ నాన్ కమ్యూన్ కేబుల్ వ్యాధులు గూర్చి మాట్లాడుతూ 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ ప్రాథమిక స్థాయిలో రక్త పోటు మధుమేహం పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని తెలియజేసినారు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో ఆశ కార్యకర్తల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లను అవసరమైన వారికి పంపిణీ చేయాలని వడ దెబ్బ లక్షణాలు గూర్చి అందరికీ అవగాహన కలగ జేయలని, ముఖ్యంగా చిన్న పిల్లలను, వృద్ధులను వడ దెబ్బ తగలకుండా చూసుకోవాలి అని వారికి తెలియ జేయలనీ సిబ్బంది అందరూ విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రుగొండ ప్రభుత్వ వైద్యురాలు కనకం తనుజ ఎర్రగుంట ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ ప్రియాంక మరియు ఆరోగ్య కేంద్రల లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఉద్యోగుల సమస్యలపై భేటి

**కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:**



నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ చైర్ పర్సన్ శ్రీ హంసరాజ్ గంగారాం అహిర్ గారు సింగరేణి సంస్థలు బీసీ ఉద్యోగుల సమస్యలపై హోటల్ టూర్ ప్లాజాలో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, పర్సనల్ అధికారులతో సింగరేణి సంస్థలు రిక్రూట్మెంట్ రోస్టర్ పాయింట్స్ గురించి, ఇతర సమస్యల పైన సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో సింగరేణి బీసెంట్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ నాగేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ వివి రావు, జనరల్ సెక్రెటరీ ఎస్ రమేష్ జైన్, సెక్రటరీ కేవీ ప్రకాష్, సెంట్రల్ కమిటీ బీసీ నాయకులు కే శ్రీనివాస్, టి నరేంద్రబాబు, శ్రీరాంపూర్ ఏరియా నాయకులు పేరం రమేష్, శ్రీరాంపూర్ ఏరియా సెక్రెటరీ బారపాటి మారుతి బీసీ అండ్ ఓ బి సి లైజెన్ అధికారి బి హరి శంకర్ పాల్గొన్నారు.

# పలు పాఠశాలలను సందర్శించిన యంఇఒ

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 11 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం మండలంలో గల పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి ప్రభుదయాల్ ఆకస్మికంగా సందర్శించారు. హనుమాన్ బస్తీ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించి, పరిశుభ్రకర రీతుల్లో వండుతూ, తాజా మరియు ఐ.ఎస్.ఐ మార్కు గల ఆహార పదార్థాలను వినియోగించాలని సూచించారు. బూడిద గడ్డ, టూ ఇంక్లైన్ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రాథమిక సామర్థ్యాలను మరింత పెంపొందించే కృత్యాలను వివరించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యా పునాదులు పటిష్టంగా ఉండాలన్నారు. ఉత్తమ ప్రతిభ చూపించే విద్యార్థులకు, ప్రోత్సాహక బహుమతులు అందిస్తానన్నారు. చక్కగా చదవాలన్నారు.

# ఉప ముఖ్యమంత్రి భట్టిపై తాత మధు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**-కనుబుద్ధి దేవా**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**



తెలంగాణరాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్కని అసభ్యపదజాలం వాడుతూ అహంపూరిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ జిల్లా కన్వీనర్ కనుబుద్ధి దేవా పేర్కొన్నారు. కార్ రేస్లు గొర్రెలు కుంభకోణాలు దగ్గర నుంచి కాళేశ్వరం దాకా కమీషన్లు తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన ఘనత మీ దొరల పాలనకే చెందుతుందని, దొరలరాజ్యంపై మమకారం ఉంటే సాగిలపడి పొర్లుదండాలు పెట్టాలిగాని, రూపాయి రూపాయి పోగేసి ప్రజాసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అందిస్తున్న ప్రజాప్రభుత్వంలోని నాయకులపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదని అన్నారు. మీ పాలనలో గ్రామ సర్పంచులే ఆత్మహత్యలు చేసుకున్న నీచాతినీచమైన రోజులు ప్రజలు మరవలేదని, మీరు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత తమరికి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో అహర్నిశలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న విధానాలను చూసి ఓర్వుకోలేకనే అవాకులుచెవాకులు పేలుతున్నావని, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం ప్రజానీకం మరియు కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని, రెట్టింపు సత్కారాలు చవిచూడాల్సి వస్తుందని పేర్కొన్నారు.

# కేసిఓఏ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కొత్తగూడెం, మార్చి 11 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం కేసిఓఏ క్లబ్‌లో సోమవారము సింగరేణిసేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా డి.హరిణి సత్యనారాయణ రావు, విశిష్ట అతిధిగా డివై.సి.ఎం.ఓ, మెయిన్ హాస్పిటల్ జి.సునీల పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారి అమూల్యమైన సందేశాన్ని తెలియచేసారు. ఈ సృష్టి లో స్త్రీ శక్తిని మించినది ఏమి లేదు అని, మహిళలు స్వయంకృషితో ఎదిగి కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కోరారు. మహిళా సాధికారతకు కృషి చేయాలని అభివర్ణించారు. ఉద్యోగం చేసే మహిళల కంటే గృహిణిగా రాణించే మహిళలు మరింత గొప్ప అని తెలిపారు. సింగరేణి గృహిణులతో పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో సింగరేణి సంస్థ కంపెనీ వ్యాప్తంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎన్నోవృత్తి విద్యాకోర్స్ లను నిర్వహిస్తున్నది అని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ పిఒ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సేవా సెక్రెటరీ పి.సుజాత, సేవ కొ ఆర్డినేటర్స్ మునిలా, పుష్ప లత, రమాదేవి, హిమ బిందు, అరుణ, స్వర్ణ లత, సుజాత, యాకుబీ, కే.దీప, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.



# కనీస మద్దతు ధరకై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా..

**కొత్తగూడెం టౌన్, మార్చి 11 - ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా పోరాటం కొనసాగిస్తుందని సంయుక్త కిసాన్ మోర్చా, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్ అన్నారు. జాతీయ కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి సూపరెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతాంగం యొక్క నడ్డి విరుస్తూ వ్యవసాయ రంగ మొత్తాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలు పన్నుతున్నదని విమర్శించారు రైతాంగం 13 నెలల పాటు ఢిల్లీ రహదారులపై ధర్నాలు చేసి సాధించిన మూడు చట్టాల రద్దును దొంగ దారిలో జాతీయ వ్యవసాయ మార్కెటింగ్ ముసాయిదా పేరుతో తీసుకొని రావడం చూస్తుంటే మోడీ ప్రభుత్వం ఎవరికోసం పనిచేస్తున్నదో తెలుస్తున్నదని విమర్శించారు. కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, రాంబాబు గోకినపల్లి ప్రభాకర్, అఖిలభారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మల రాంబాబు, జాటోతు కృష్ణ, బుర్ర వెంకన్న, బానోతు ధర్మ, కొండబోయిన వెంకటేశ్వర్లు, అజ్మీర బిచ్చ, గాంధీ, నకరికంటి నాగేశ్వరరావు, అప్పారావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# “అక్రమం” పై చట్ట పరిధిలో కొరడా

**- గంజాయి, బెల్ట్ షాపులు, అక్రమ ఇసుక రవాణాపై దృష్టి**

**- సైబర్ క్రైమ్‌లపై 1930కి కాల్ చేయాలి**

**- ఎస్‌హెచ్‌ఓ ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి**

మధిర మార్చి 11 ప్రభాతవార్త :

మధిర పరిధిలో అక్రమ వ్యవహారాలపై చట్ట పరిధిలో కొరడా ఝులిపిస్తున్నామని మధిర పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ట్రైన్ ని ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి తెలిపారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, మధిర పట్టణ పరిధిలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించడంతోపాటు, ఇసుక తోలకాలు కొనసాగుతున్నాయని అన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి ఎడ్లబండ్ల ద్వారా, ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించడం నేరమని అన్నారు. అలాగే పట్టణంలో అనుమతి పొందిన మద్యం దుకాణాల కంటే ఐదు రెట్లు బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయని, వీటి వలన సామాన్య జీవనానికి అసౌకర్యంగా మారిందని అన్నారు. వీటితోపాటు గంజాయి విక్రయాలు సేవనం కొనసాగుతున్నట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో వీటిపై ప్రత్యేకంగా దృష్టి సారించి చర్యలు చేపడుతున్నామని రిత్విక్ సాయి తెలిపారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడుపుతున్నారని, మైనర్లకు వాహనాలను ఇవ్వరాదన్న నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించడం ద్వారా ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని నిలువరించేందుకు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాలు తనిఖీలను చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు పెరిగిపోతున్నాయని, ప్రజలు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండడంతో పాటు, తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. దీని ద్వారా నేరస్తులు బ్యాంకు ఖాతాల నుండి బదలాయించిన మొత్తాలను రికవరీ చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. అలాగే ప్రత్యేకించి కొంతమంది వ్యక్తులు ఎటువంటి గుర్తింపు లేకపోయినా మీడియా ప్రతినిధులుగా వ్యవహరిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఇటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు చట్ట పరిధిలో నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించకుండా కొనసాగే అన్ని అంశాలపై ప్రత్యేకమైన దృష్టి సారించడం జరుగుతుందని, నిబంధనలను అతిక్రమించి వ్యవహరించే వారిపై చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పైరవీలకు తావివ్వకుండా పట్టణంలో శాంతిభద్రతలను పరిరక్షించే చర్యలను చేపట్టినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు గంజాయి, అక్రమ ఇసుక, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదుల మేరకు చేపడుతున్న చర్యలకు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించి, వారికి తెలిసిన సమాచారం అందించి తోడ్పాటునందించాలని ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి కోరారు. ఈ సమావేశంలో ఎస్సై చంద్రశేఖర రావు ఉన్నారు.



# చిలుకూరు గ్రామానికి 37 ఇందిరమ్మ గృహాలు మంజూరు

**- గృహ నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ**

మధిర మార్చి 11 ప్రభాతవార్త :



మండలంలో మోడల్ విలేజ్ గా ఎంపికైన చిలుకూరు గ్రామానికి గృహ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 37 ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను మంగళవారం అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను ఉచితంగా అందించాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం స్కూలు భవనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపిఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మరీదు కొండలరావు, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల శ్రేయస్సే లక్ష్యం

**- మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 ః



సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఏఐటీయూసీ లక్ష్యమని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన మంగళవారం ఏరియాలోని ఏరియావర్క్‌షాప్, స్టోర్స్‌లలో నిర్వహించిన ఫిట్‌మీటింగ్‌ల్లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యంతో ఇటీవల స్ట్రక్చర్ సమావేశాలు ఏర్పాటుచేసి అనేక సమస్యలపై చర్చించి ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలంటూ మేనేజ్మెంట్‌ను డిమాండ్ చేయడం జరిగిందన్నారు. 14డిమాండ్లపై యాజమాన్యంతో చర్చలు జరిపి ఫలప్రదమయ్యే విధంగా కృషిచేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశాలలో బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ మల్లెల రామనర్సయ్య, అసిస్టెంట్ బ్రాంచి సెక్రెటరీ మేకల ఈశ్వరరావు, ఆఫీస్ బేరర్లు ఆవుల నాగరాజు, గోలి గంగాధర్‌రావు, ఆదెర్ల సురేందర్, చారీ, రాకేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా..

**- ట్రాక్టర్ ను పట్టుకొని కేసు నమోదు చేసిన బోనకల్ ఎస్సై మధుబాబు**

బోనకల్, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ వత్సవాయి నుండి అక్రమంగా తెలంగాణ ప్రాంతంలోకి తరలిస్తున్న అక్రమ ఇసుక ట్రాక్టర్ ను సోమవారం అర్ధరాత్రి బోనకల్ పోలీసులు పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆంధ్రాలోనే వత్సవాయి మండలం నుండి గత కొన్ని రోజులుగా ఆంధ్ర ప్రాంతం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణ ప్రాంతంలోకి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని తెలుసుకొని సోమవారం రాత్రి సమయంలో పట్టుకున్నారు. ఒకవైపు పోలీసులు హెచ్చరికలు చేస్తున్న మరోవైపు ఇసుక అక్రమ దందా ఆగకపోవడం విశేషం. ఇసుక అక్రమ రవాణా కేసులో ఏ 1 నిందితులుగా ట్రాక్టర్ డ్రైవర్ గరిమల్ల సుబ్బారావు, ఏ 2 నిందితులుగా ట్రాక్టర్ యజమాని వెంకటేశ్వర్లు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుబాబు తెలిపారు. పట్టుకున్న అక్రమ ఇసుక ట్రాక్టర్ పై 6000 రూపాయలు జరిమానా విధించినట్లు తెలిపారు. పట్టుకున్న ఇసుక ట్రాక్టర్ తిశి 20 తితి 0209 పై కేసు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు తెలిపారు.

# సామినేని కుటుంబాన్ని పరామర్శించిన పొంగులేటి

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి సామినేని నాగమణి ఇటీవల గుండెపోటుతో మరణించిన సంగతి తెలుసుకున్న మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం రోజున మేడేపల్లి గ్రామం చేరుకొని సామినేని నాగమణి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి సామినేని హరి ప్రసాద్ ను పరామర్శించారు. అనంతరం వెంకటాపురం గ్రామంలో మరణించిన కట్ల సురేష్ మాతృమూర్తి కట్ల రంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టం తేవాలి



ముదిగొండ ప్రభాతవార్త:

యం.యస్.పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరావు మాదిగ, యం.ఆర్.పి. యస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ మాదిగ ల అధ్యక్షతన జరుగుతున్న దీక్షలో ముఖ్యఅతిది గా మండల ఇంచార్జ్ నూకల నాగేశ్వరావు మాదిగ పాల్గొని మాట్లాడుతూ మార్చి 12 నుండి జరగబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకొస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు ఎస్సీ వర్గీకరణ వర్తించేలా చట్టానికి రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మండల తహశిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి, వి. హెచ్ పి యస్, యువసేన మండల కమిటీ అధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హాయం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రూపొందించి ( రేషనలైజేషన్ ఆఫ్ రిజర్వేషన్ ఆక్ట్ ,2000) , ఆ చట్టంలో గతంలో ఇచ్చిన ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ కు వర్గీకరణ సూత్రం వర్తింపజేసేలా 4 వ నిబంధనను పొందుపరిచారు. దాని వల్ల ఆనాడు మాదిగ నిరుద్యోగులకు ఎంతో మేలు జరిగిందని అన్నారు. ఇప్పుడు ఆ చట్టాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టడం సాధ్యం కాదని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారం తప్పని అన్నారు . గతంలో చంద్రబాబు చూపెట్టిన నిజాయితీని నేడు రేవంత్ రెడ్డి చూపెట్టితే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ లో వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. 2004 కు ముందు వర్గీకరణ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు రాగా సుప్రీం కోర్టు 2004లో వర్గీకరణ రద్దు చేసిందనే కారణంతో ఆ నోటిఫికేషన్లలో వర్గీకరణను వర్తింపజేయకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టలేదని అన్నారు. వర్గీకరణ వ్యతిరేక తీర్పును వేగంగా అమలు చేశారు. వర్గీకరణ అనుకూల తీర్పును అమలు చేయడానికి మాత్రం కొర్రీలు పెడుతున్నారని అన్నారు. అప్పుడు కాంగ్రెసే, ఇప్పుడు కాంగ్రెసే అధికారంలో ఉందని అన్నారు. ఎస్సీ ఉద్యోగాలను మాలలకు దోచిపెట్టడమే కాంగ్రెస్ విధానమని అన్నారు . ఒకవైపు ఎస్సీ వర్గీకరణ చట్టం వస్తుందని చెప్తూనే మరోవైపు చట్టం రాకముందే ఉద్యోగ పరీక్ష ఫలితాలు విడుదల చేయడం మాదిగలకు ద్రోహం చేయడమే అని అన్నారు. గ్రూప్ 1,2,3, బీజూవీ, ఎక్స్ టెన్షన్ ఆఫీసర్స్ మొదలగు అన్ని ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. మాలల కోసం మాదిగలకు అన్యాయం చేస్తున్న రేవంత్ ప్రభుత్వం తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. మాదిగలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు కొనసాగుతున్నాయని ,తరువాత శాంతియుతంగా ధర్నాలు , రాస్తారోకోలు, లీళివీ, కలెక్టర్ కార్యాలయల ముట్టడిలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యం యస్ పి సీనియర్ నాయకులు యాండ్రాతి నాగరాజు మాదిగ, యువసేన మండల అధ్యక్షులు నారాపొంగు జాని మాదిగ, వి హెచ్ పి యస్ మండల అధ్యక్షులు గుంజులూరి రాంబాబు మాదిగ, మండల నాయకులు గుర్రం రాము మాదిగ, నారాపొంగు కిరణ్ మాదిగ, బంక నాగేశ్వరావు మాదిగ, ఇరుకు కొరివి, గుర్రం సంగయ్య, బొడ్డు రామారావు, పందిరి అరవింద్ మాదిగ, జొన్నలగడ్డ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళలకు ఆర్థిక చేయూత అందించడం సంతోషకరం

**-ఐటీసీ పీఎస్‌పీడీ సేవలు అభినందనీయం**

**-ఎమ్మెల్యేలు పాయం, డా.తెల్లం, ఐటిడిఏ పీవో రాహుల్**

సారపాక, ప్రభాతవార్త :

ఒంటరి మహిళలకు వ్యాపారంపరంగా చేయూత నిచ్చి వారికి ఆర్థికంగా సమాజంలో మంచి గుర్తింపు తేవడం చాలా సంతోషకరమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం నాడు బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి కళాభారతిలో నిర్వహించిన ఐటీసీ బంగారు భవిష్యత్తు అతి నిరుపేద సహాయ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మరియు పాయం వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన కావించి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం పివో మాట్లాడుతూ ఐటిసి వారు నిర్వహిస్తున్న బంగారు భవిష్యత్తు అది నిరుపేద సహాయ కార్యక్రమం నిరుపేద మహిళలకు






మెలకువలను గుర్తించి వారికి అనేక రంగాలలో శిక్షణ ఇప్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి పలు రకాల కార్యక్రమాలను నిర్వహించి ఆర్థికంగా మెరుగుపరిచేందుకు తోడ్పడుతున్న ఐ టి సి సంస్థ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వరదల కారణంగా అనేక గ్రామాలు ముంపునకు గురి అయితే అక్కడ ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వేల మందికి భోజన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసి ముంపు గ్రామాల ప్రజలకు అనేక సేవలు అందించారని, ఐ టి సి, సి ఎస్ ఆర్ నిధులతో అనేక గ్రామాల అభివృద్ధికి తోడ్పడ్డారని, బంధన్ ఐటిసి వారి సేవలు ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలిచాయని, భర్త లేని కుటుంబాల మహిళలకు వారి రెక్కల పై వారు నిలబడే భరోసా ఐటిసి సంస్థ వారు కల్పించారని అన్నారు. అనంతరం భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు, పేదలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించడం, పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా పరంగా సహకారం అందించడం అలాగే పై చదువులు చదవడానికి ఆర్థికంగా తోడ్పాటు అందించి వారి భవిష్యత్తుకు చేదోడు వాదోడుగా ఉండి జీవితంలో స్థిరపడేలా ఐటిసి సంస్థ వారు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కళావేదికలో ఏర్పాటుచేసిన వివిధ స్టాళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఐటీసీ వారి సహకారంతో వివిధ రకాల షాపులు ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నామని జీవితాంతం ఐటీసీ సంస్థ వారికి రుణపడి ఉంటామని మహిళలు శాసనసభ్యులకు, ప్రాజెక్ట్ అధికారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ టి సి హెచ్ ఆర్ జి యం శ్యామ్ కిరణ్, ప్రజా ప్రతినిధులు, బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, అశ్వాపురం కు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎకరానికి 20 టన్నులు పుచ్చకాయలు దిగుబడి చేసిన రైతు

**-అభినందించిన మంత్రి తుమ్మల**

బూర్గంపహాడ్ ,మార్చి 12,ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ పరిధిలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన యారం. లక్ష్మిరెడ్డి అనే రైతు తన పొలంలో పుచ్చకాయల పంటను సాగు చేశారు. ఆ పొలానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా,కోతుల బెడద రాకుండా పొలం చుట్టూ సోలార్ విద్యుత్ సిస్టం ని ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధంగా పుచ్చకాయల దిగుబడికి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. దీంట్లో భాగంగా ఎకరానికి 20 టన్నుల పుచ్చకాయలు దిగబడి చేశారు. విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఫోన్ చేసి లక్ష్మీ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రైతులందరికీ సోలార్ ను సబ్సిడీ మీద ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి స్పందిస్తూ రైతులను ప్రోత్సహించే విధంగా తాను అన్ని రకాలుగా చర్యలు చేపడతానని రైతుకు హామీ ఇచ్చారు. వ్యవసాయ రంగంలో లక్ష్మీరెడ్డిని ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మంత్రి కోరారు. మంత్రి తుమ్మల తనకు స్వయంగా ఫోన్ చేసి అభినందించినందుకు తాను అవధులు లేని ఆనందం పొందానని తెలిపారు.

# 40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

**- వచ్చే నెలలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి**

**- ప్లాంట్ నిర్మాణానికి బి.హెచ్.ఇ.ఎల్‌తో ఒప్పందం**

కొత్తగూడెం, మార్చి 11 – ప్రభాతవార్త:

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా సోమవారం సాయంత్రం ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్‌తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్, హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్టంగా



నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బీహెచ్‌ఈఎల్ జీఎం అండ్ హెడ్ శ్రీపార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

**– ప్లాంట్ పూర్తయితే ఏటా రూ.300 కోట్ల లాభాలు...**

ఈ ఒప్పందం ప్రకారం బి.హెచ్.ఇ.ఎల్. సంస్థ 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ కేంద్రానికి సంబంధించి బాయిలర్స్, టర్బైన్స్, జనరేటర్ల (బి.టీ.జి.) ఏర్పాటుతోపాటు అన్ని రకాల సివిల్ తదితర అన్ని నిర్మాణాలను 48 నెలల్లో అనగా నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం సింగరేణి సంస్థ 2016లో పూర్తయిన 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తూ కంపెనీకి ప్రతి ఏడాది సుమారు 450 కోట్ల రూపాయల వరకు లాభాలను ఆర్జించి పెడుతుంది. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్ ను రాష్ట్ర అవసరాలకు అందించింది. ఈ నేపథ్యంలో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం పలుమార్లు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాలలో కెల్లా అత్యధికంగా ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ (పీ.ఎల్.ఎఫ్.) సాధిస్తూ జాతీయస్థాయిలో గుర్తింపు పొందింది. ఈ ప్లాంట్ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఇదే ప్రాంగణంలో సింగరేణి సంస్థ మరో యూనిట్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీనితో ఈ కొత్త ప్లాంట్ కు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులకు ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. ఈ ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో 300 కోట్ల రూపాయల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉంది. ఇది సింగరేణి ప్రగతికి ఎంతో దోహదపడుతుంది.



# సత్తుపల్లి, ఏంసూర్ మండలాల్లో పర్యటించిన విద్యుత్ శాఖ ఎస్సీ

**-అధికారులకు సూచనలు ఇచ్చిన ఎస్సీ**

సత్తుపల్లి, మార్చి 11, ప్రభాత వార్త :



రానున్న వేసవి కాలం సందర్భంగా ప్రజలకు రైతులకు విద్యుత్ వల్ల ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్తగా యి ప్పటినుండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారి( సూపరింటెండెంట్ ఇంజనీర్ ) ఇనుగుర్తి శ్రీనివాసాచారి కిందిస్థాయి అధికారులకు సూచించారు. సత్తుపల్లి ఏం సూరు మండలాల్లో లోని సత్తుపల్లి విద్యుత్ శాఖ డి ఈ ఎల్ రాములు తో ఆయన మంగళవారం పర్యటించి పలు విద్యుత్ సబ్స్టేషన్లను పరిశీలించి రానున్న యాసవి కాలానికి ఇప్పటినుంచే ఓవర్ లోడ్ ట్రాన్స్ఫార్మర్లు సమస్య లు తలెత్తకుండా చూడాలని ఎస్సీ శ్రీనివాస చారి అధికారులకు సూచించారు. ముందుగా సత్తుపల్లి మండలం గంగారంలోని 132 కె.వి విద్యుత్ ఉపకేంద్రం33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ లను ఆయన పరిశీలించి వేసవి కాలంలో విద్యుత్తు సమస్యలు ప్రజలకు రైతులకు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీనివాసచారి సూచించడం



జరిగింది. ఎస్సీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సత్తుపల్లి మండలం గంగారం వచ్చిన ఎస్సీ ఇనుగుర్తి శ్రీనివాసాచారికి డి ఈ ఎల్ రాములు సమక్షంలో గంగారం ఏఈ ఏ కావ్య వారి సిబ్బంది స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏడీఈ ప్రసాదు బాబు సబ్ స్టేషన్ సిబ్బంది హాజరైన వారిలో ఉన్నారు.

# హెచ్ఐవి పై కళాజాత

బూర్గంపహాడ్ ,మార్చి 12,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలు మేరకు వై ఆర్ జెకేర్ లింకు వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలోని బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురంలో లారీ యాడ్ దగ్గర మొరంపల్లి బంజర గ్రామాల్లో పోలూరు రాము కళాబృందం ప్రేమ కుమారి బృందాల పల్లె సుద్దల కళారూపాల ద్వారా హెచ్ఐవి గురించి మంగళ వారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళారూపాల ద్వారా హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సుఖ వ్యాధులు అంటే ఏంది అది ఎలా ఉంటాయి రక్తదానం గురించి ఐసీటీసీ సేవలు గురించి ఏఆర్టీ మందుల గురించి వాటి ప్రాధాన్యత తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలుకు ఆరోగ్య అంశాల పైన ఆటపాట ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు . ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఏఎన్ఎం రోషిని,జయసుధ, ఆశ వర్కర్లు రమణ , లక్ష్మి లింక్ వర్కర్స్ జరీనా, రోజా, కళాకారులు పోలూరి రాము, ప్రేమకుమారి, పల్లె సుద్దుల శ్రీను, నరాటి సత్యనారాయణ, నారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు సదరం సర్టిఫికెట్లు

## డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్

## సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు మందులు పంపిణీ



**ఖమ్మం మార్చి11, ప్రభాత వార్త:**
ఎన్నో ఏళ్ళుగా తలసేమియా, సికెల్ సెల్ చిన్నారులు ఎదురు చూస్తున్న సదరం సర్టిఫికెట్ త్వరలోనే జారీ కానుందని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం లో తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేసి, సింగిల్ పేరెంట్‌గా ఉండి చిన్నారులను కాపాడుకుంటున్న మహిళలను ఘనంగా సత్కరించారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రాజశేఖర్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు మందులు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం 20216 ఏడాదిలో 19 జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ చేసేదుకు జీవో నెంబర్ 5ను తీసుకొచ్చిందని, ఆ జీవో నాటి నుండి అమలులోకి రాలేదన్నారు. తాజాగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చొరవతో తలసేమియా, సికిల్‌సెల్ జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ అయేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సదరం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన 19 జబ్బుల్లో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి కూడా ఉందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి తలసేమియా, సికిల్‌సెల్ చిన్నారులందరికి ఒకేసారి సర్టిఫికెట్లు జారీ అయేలా కోరదామని అన్నారు. ఈ సర్టిఫికెట్ వస్తే చిన్నారుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ఈ సర్టిఫికెట్లు కోసం చిన్నారులతో దరఖాస్తులు చేయించాలని సూచించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులను తల్లిదండ్రులు లేకపోయినా నాయనమ్మలు, అమ్మమ్మలు, తండ్రి లేకపోయినా తల్లి పోషిస్తూ కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటుండడం అభినందనీయమన్నారు. వీరందరికి సంస్థతో పాటు తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, జాబిశెట్టి రేణుక, లక్ష్మీ మ్రదీపా, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, విద్యాక్షేత్ర స్కూల్ కరస్పాండెంట్ భాగ్య, అనురాధ, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి పావని, ప్రొద్దుటూరి రవిచందర్, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు



# విలువలు కలిగిన పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

## ఏపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధులు ప్రసాద్, సాదినేని వెంకటేశ్వరరావు

**ఖమ్మం మార్చి 11, ప్రభాతవార్త**
రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత నిర్మాణం కలిగి ఉన్నది కేవలం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ మాత్రమేనని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధికార ప్రతినిధి పి ప్రసాద్, తెలంగాణ అధికార ప్రతినిధి సాదినేని వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసి అమరజీవి రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ కార్యక్రమాలు మంగళవారం ఖమ్మంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఆవునూరి మధు అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ...సూక్ష్మస్థాయిలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కి చెందినవాడు రాయల ,అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు తమ పార్టీకే ఉందని,మరెవరికి లేదని దీనిపై అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. అనంతరం సాధినేని వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ అరుణోదయ నాగన్న, డేవిడ్ కుమార్ ,విప్లవ కుమార్ పాల్గొన్నారు.

# యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం



## పి.డి.ఎస్.యు జాతీయ నాయకులు అజాద్

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 11, ప్రభాతవార్త:**
దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధముగా, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని విద్యారంగం పట్ల రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయడమేనని జాతీయ నాయకులుఅజాద్, తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్ విమర్శించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా పి డి ఎస్ యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని కాకతీయ యూనివర్సిటీ సబ్ క్యాంపస్ లో యూ జి సి నూతన ముసాయదా 2020 ను వ్యతిరేకంగా విశ్వవిద్యాలయాల స్వయంప్రతి ప్రత్తి కాపాడుకుందాం అనే అంశంపై లక్ష్మణ్ అధ్యక్షతన సదస్సు ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యవక్తలు అజాద్, వెంకటేష్ మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం దేశంలోని విద్యావేత్తలను,మేధావును,ప్రజాస్వామికవాదులన ు,వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ఏకపక్షంగా విద్యారంగంలో దేశ వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక సంస్కరణలకు ప్రయత్నిస్తుందని, రాష్ట్రాల సమైక్యత స్ఫూర్తిని దెబ్బతీసేటువంటి విధంగా యు జి సి డ్రాఫ్ట్ 2025 ఉందన్నారు. ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నల్లో విద్యా కాషాయీకరణే ధ్యేయంగా, దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నమే లక్ష్యంగా దేశంలోని భిన్నత్వంలో ఏకత్వాన్ని దెబ్బతీసే కుట్రపూరిత చర్యలకు ఒడిగడుతున్నదన్నారు.

నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ నూతన ముసాయిదా 2025 తీసుకువచ్చి విద్యార్థుల్లో కుల,మత తత్వాలతో కూడిన మూఢత్వ భావాలను పెంపొందిస్తూ, ప్రశ్నించే తత్వాన్ని, ప్రజాస్వామిక, మానవీయ లక్షణాలను సమాధి చేయచూస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. జిల్లా నాయకులు సందీప్, నసీర్, భారత్, ప్రియాంక, అఖిల, సింధు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్




# చెస్ పోటీలో సర్వజ్ఞ విద్యార్థుల సత్తా

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 11, ప్రభాతవార్త:**
ఖమ్మం వీడివోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల లో జరిగిన చెస్ పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సర్వజ్ఞ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. సర్వజ్ఞ స్కూల్ బాలబాలికలు వివిధ వయస్సుల విభాగాలలో పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి పలు బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఆర్. వి. నాగేంద్ర కుమార్, కె. నీలిమ,సబ్ కలెక్టర్ బాలకృష్ణారెడ్డి , చెస్ అసోసియేషన్ సెక్రటరీలు గోపీకృష్ణ, షఫీ, జ్యోత్స్న విద్యార్థులను అభినందించారు.

# ఇండ్ల స్థలాల సాధనకు ప్రత్యక్ష కార్యాచరణ

**ఖమ్మం మార్చి 11, ప్రభాతవార్త:**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సోమవారం ఖమ్మంలో చేపట్టిన సభ్యత్వ నమోదు సభ విజయవంతం కావడం పై యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటన విడుదల చేసింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు భరోసా కల్పించారు. జర్నలిస్టుల పై తప్పుడు కేసులు బనాయించే ప్రయత్నిస్తుండటం సరికాదని, మండల స్థాయి నుంచి జిల్లా కేంద్రం వరకు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని, త్వరలో దీనిపై ప్రత్యేక్ష కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. అక్రిడిటేషన్ కార్డులు , హెల్త్ కార్డులు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# రెవిన్యూ కౌంటర్లతోపాటు ఎల్ఆర్ఎస్ ప్రత్యేక కౌంటర్లు

## కౌంటర్లను పరిశీలించిన కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 11 ప్రభాతవార్త**



ఎల్ఆర్ఎస్ కోసం రెవెన్యూ కౌంటర్లతోపాటు ఎల్ ఆర్ఎస్ కౌంటర్లు కూడా ఏర్పాటు చేయడమైనది. ఫీజు వివరాలు తెలియ జేయడం కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రత్యేకంగా ఒక వార్డ్ ఆఫీసర్ని కేటాయించారు. ఆంజనేయస్వామి టెంపుల్ బురాపురం, కమాన్ బజార్ షాది ఖానా గాంధీ పార్క్, మామిళ్లగూడెం అయ్యప్ప స్వామి టెంపుల్ శ్రీనివాస్ నగర్, స్తంభాన్ని నగర్ కొలిపాక ఫంక్షన్ హాల్, ఇందిరానగర్వెజ్జా నాన్ వెజ్ మార్కెట్ వీడియోస్ కాలనీ, గొల్లగూడెంఏర్పాటు చేసినటువంటి కౌంటర్లలో ఎవరెవరు ఉంటున్నారు అనేది పరిశీలించి కౌంటర్ దగ్గరికి వచ్చినటువంటి దరఖాస్తుదారుల సందేహాలను ఎలా నివృత్తి చేస్తున్నారు అని పరిశీలించారు.

# జాతిపిత విగ్రహానికి ఘోర అవమానం

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 11:





1998 వ సంవత్సరం లో చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మహాత్మ గాంధీ విగ్రహం(ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని మొండికుంట పాత గ్రామపంచాయతీ కార్యాలయం ముందు 1998 వ సంవత్సరం లో కొంతమంది యువత ముందుకు వచ్చి చైతన్య యువజన సంఘం ఏర్పాటు చేసి గ్రామస్థుల నుండి రూపాయి, రూపాయి చందాలు వసూలు చేసి మొండికుంట గ్రామం లో జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించామని చైతన్య యువజన సంఘం సభ్యులు తెలిపారు. సుమారు 27 సంవత్సరాల చరిత్ర కలిగి, చెక్కు చేదరకుండ ఉన్న గాంధీజీ విగ్రహాన్ని కొంతమంది వ్యక్తులు విగ్రహం కాళ్ళు విరిచి అదే గ్రామం లో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో ఓ మూలకి పడివేయడం బాధాకర విషయమని, విగ్రహాన్ని తొలగించిన వారిని చట్ట పరంగా శిక్షించాలని, మహాత్మా గాంధీ విగ్రహాన్ని పున ప్రతిష్ట చేయాలని మంగళవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో విగ్రహం వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అశ్వాపురం మండల మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, కళ్లెం ఇంద్రారెడ్డి, నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కని మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ సర్పంచ్ కమటం వెంకటేశ్వరరావు, టిజెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కర్ణాకర్ రెడ్డి, టీజేఎస్ మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొండ బత్తుల ఉపేందర్, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, మారోజు కృష్ణమాచారి, రామిడి సాంబిరెడ్డి, పశువుల వెంకటేష్, ఆర్యవైశ్య సంఘం గ్రామ నాయకుడు కాకర్ల రామారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇల్లుకు శంకుస్థాపన

- శంకుస్థాపన చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 11 :



అశ్వాపురం మండల పరిధిలోని కుర్వపల్లి కొత్తూరు గ్రామంలో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో సొందే సావిత్రమ్మ సొంతఇంటి స్థలంలో ఇందిరమ్మ ఇంటికి మంగళవారం భూమి పూజ చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లు పేదల పాలిట వరంగా రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని, ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రానున్న కాలం లో పినపాక నియోజకవర్గం లో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో మంజూరు చేపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, నెల్లిపాక సొసైటీ అధ్యక్షులు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, బూరెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జోలికివస్తే చర్యకు ప్రతిచర్య

- అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 11:



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని విమర్శించే స్థాయి తాతా మధుకు లేదు అని ఊడిగం చేయాలనుకుంటే దొర గడీలలో చేసుకోవాలి తప్ప ప్రజాస్వామ్యంలో కుదరదంటు కాంగ్రెస్ పార్టీ జోలికివస్తే చర్యకు ప్రతిచర్య ఉంటుందంటు అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా బిక్షమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర దళిత ఉప ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లు భట్టి విక్రమార్కని అసభ్యపదజాలం వాడుతూ సిగ్గు లజ్జ ఉందా అనేలా అహంపూరిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు మాటలు వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ కారు పార్టీనేనని, భూకుంభకోణాలు, పథకాల పేరిట వందలకోట్ల దోపిడీవ్యవసాయ క్షేత్రాలు, ఫార్మహౌజ్ నిర్మాణాలు, లిక్కర్ వ్యాపారాలు కార్ రేస్ ల కుంభకోణాలు దగ్గర నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు దాకా కమీషన్లు తీసుకొని కూలిపోయే ప్రాజెక్టులు కట్టిన ఘనత మీ దొరల పాలనకే చెందుతుందని, దొరలరాజ్యంపై మమకారం ఉంటే సాగిలపడి పొర్లుదండాలు పెట్టాలిగాని ప్రజాసంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అందిస్తున్న ప్రజాప్రభుత్వంలోని నాయకులపై ఇష్టానుసారంగా నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యంలో సరికాదని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడానికి ధైర్యం లేక బిజెపితో చీకటి ఒప్పందం పెట్టుకుని బిజెపికి ఊడిగం చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ ది అని మీ పాలనలో గ్రామ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న నీచాతినీచమైన రోజులు ప్రజలు మరవలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక మంత్రిగా బాధ్యతలు తీసుకున్న భట్టి విక్రమార్క ఎంతో బాధ్యతతో అహర్నిశలు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న విధానాలను చూసి ఓర్చుకోలేకనే ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

# బాధిత రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక ప్రభాత వార్త, మార్చి 11:



నియోజవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గుర్తు తెలియని వ్యక్తులు మిర్చి పంటకు నిప్పు అంటించడంతో చేతికి వచ్చిన పంట నష్టపోయిన రైతు పొన్నగంటి పురుషోత్తం ను కలిసి పరామర్శించారు. ఘటన పై పూర్తి విచారణ జరిపి దోషులను శిక్షించేలా చర్యలు తీసుకుంటూ రైతుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పురుషోత్తం ను ఓదార్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ సైన్స్ఎక్స్‌పో

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 ః



మణుగూరులోని ఎక్సలెంట్ స్టార్ హైస్కూలులో మంగళవారం సైన్స్ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ విభాగాలకు సంబంధించి 200లకుపైగా సైన్స్ నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. సైన్స్, సోషల్, మాథ్స్‌లకు సంబంధించిన నమూనాలతో పాటు తెలుగు, హిందీ, ఇంగ్లీషుల్లో బోధన అభ్యాస పద్ధతులను తయారుచేసి ఎక్స్‌పోలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిధిగా హాజరైన ఎంఈవో స్వర్ణజ్యోతి మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రైమరీలెవెల్‌లో ఎంతో గొప్పగా సైన్స్ నమూనాలు తయారుచేయడం పిల్లలయొక్క మేథాశక్తిని బయటపెట్టిందన్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఖాదర్, డైరెక్టర్ యాకూబ్ షరీఫ్, నయ్యర్, జీనత్, షమీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి పంటకు నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య

పినపాక ప్రభాత వార్త, మార్చి 11:



మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామానికి చెందిన పొనగంటి పోరుషోత్తం అనే రైతు మిర్చి పంటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి తగలబెట్టడం దుర్మార్గమని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోల్లోజు అయోధ్య చారి అన్నారు. మిర్చి పంట నష్టపోయిన బాధిత రైతును మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక రైతు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను ఇలాంటి దుశ్చర్యలతో నష్టపరచడం దుర్మార్గపు చర్య అన్నారు. అసలే పెట్టుబడులు ఎక్కువై పంట దిగుబడి తగ్గి మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్న మిర్చి రైతు నోటికాడ పంటను అందకుండా చేయడం ద్రోహం అన్నారు. పంట నష్టానికి కారకులైన వ్యక్తులను వెంటనే అదుపులో తీసుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మరో రైతుకు ఇలాంటి నష్టం వాటిల్లకుండా పోలీస్ అధికారులు కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మిర్చి రైతు పురుషోత్తం కు జరిగిన పంట నష్టంపై ప్రభుత్వ అధికారులు సర్వే చేసి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోహరచారి, పత్తిపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి కామిశెట్టి రామారావు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

- ఎస్సై రాజ్ కుమార్

పినపాక ప్రభాత వార్త, మార్చి 11:



ప్రమాదాల నివారణ నేపథ్యంలో ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజకుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో వాహన తనిఖీలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలిగేలా దుకాణ యజమానులు ఫ్లెక్సీలు పెట్టి రోడ్డు ఆక్రమించినట్లయితే వారిపై కేసుల నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దుకాణ యజమానులు సహకరించాలని కోరారు. రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజ్ ఆక్రమణ జరగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలి

- మణుగూరు ఓసీ విస్తరణ భూసేకరణ అధికారి

ఐఎఫ్‌టీయూ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 ః



మండలంలోని మణుగూరుఓసీ విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితరైతులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మంగళవారం భూసేకరణ ప్రత్యేక అధికారి సుమకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్డీ నాసర్‌పాషా, నాగార్జున, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలోని మహిళ విద్యార్థినిలకు

### - రెండు రోజుల కెరీర్ ఓరియంటల్ ప్రోగ్రామ్

**అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలోని మహిళ విద్యార్థినిలకు గొద్రెజ్ ఆగ్రోవెట్, పసిడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇక్క లెర్నింగ్ ఫౌండేషన్ సౌజన్యంతో రెండు రోజుల పాటు కెరీర్ ఓరియంటల్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో నిర్వాహకులు మమేకమూ వివిధ కార్యకలాపాలు నిర్వహించారు. క్యాంపస్ ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూస్ మొదలగు అంశాలపై విద్యార్థులకు వివరించారు. వాటికి సిద్ధపడే వ్యూహాలు సిద్ధం చేసుకోమని తెలిపారు. ఈ అంశాలపై విద్యార్థుల నుండి ఫీడ్‌బ్యాక్ తీసుకొని ముగింపు కార్యక్రమం నిర్వహించారు. రెండు రోజుల పాటు హాజరైన విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ శ్రావణ్ కుమార్, శ్రీలత, శిరీష, కృష్ణతేజ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పామాయిల్ మొక్కలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### - ఆయిల్‌ఫెడ్ జిఎంకు రైతుల వినతి

**అశ్వారావుపేట రూరల్, మార్చి 11 ప్రభాతవార్త:**



నకిలీ పామాయిల్ మొక్కలతో ఆర్థికంగా నష్టపోయిన పామాయిల్ రైతులను ఆదుకోవాలని కోరుతూ తెలంగాణ ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట జోన్ పామాయిల్ రైతులు ఆయిల్‌ఫెడ్ జిఎం సుధాకర్‌రెడ్డికి విన్నవించుకున్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో జిఎంను కలుసుకున్న రైతులు ఆయనతో పాటు వినతిపత్రాన్ని అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పామాయిల్ రైతులమైన మేము 2016 నుండి 2022 మధ్య కాలంలో పామాయిల్ మొక్కలు నాటడం జరిగిందని కాని పెరుగదల లేని గెలలతో ఆర్థికంగా నష్టపోతున్నామన్నారు. ఇట్టివిషయంపై గతంలో దరఖాస్తులు చేసుకున్నా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ప్రస్తుతం సమస్య తీవ్రత దృష్ట్యా మీరు స్పందించి మా తోటలను శాస్త్రవేత్తలతో పరిశీలన చేయించి రైతులు ఏ మేరకు నష్టపోయారో గుర్తించి రైతులను ఆదుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కె సుబ్బారావు, కె పుల్లయ్య, వెంకటరావు, నాగబాబు, సత్యనారాయణ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం అటవీ ప్లాంటేషన్‌లో ఉద్రిక్తత

### - ప్లాంటేషన్‌లో బోరు వేస్తున్న అధికారులు

### - అడ్డుకున్న గిరిజనులు

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రామన్నగూడెం అటవీ ప్లాంటేషన్‌లో మంగళవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్లాంటేషన్‌లో అటవీ అధికారులు బోర్‌వెల్‌తో బోరు వేస్తుండగా రామన్నగూడెం గ్రామ గిరిజనులు అడ్డుకున్నారు. అసలు రెవెన్యూ భూమిలో బోరు వేస్తున్నారా, అటవీ శాఖ భూమిలో బోరు వేస్తున్నారని అని ప్రశ్నిస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ భూమిలో మాకు పట్టాలు ఇచ్చిన భూములు ఉన్నాయని వారు ఆందోళన చేశారు. ఈక్రమంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్కడకు చేరుకోగా ఇరువర్గాల వాదనలు విన్నారు. గిరిజనుల ఆందోళనలతో బోరు పనులను నిలుపుదల చేసి బోరు వేస్తున్న బోర్‌వెల్‌ను సీజ్ చేసి తహాశీల్దార్ కార్యాలయానికి తరలించారు.

## స్తంభించిన రెవెన్యూ సేవలు

### - తహాశీల్దార్ లేక మండల వాసుల ఇక్కట్లు

**దమ్మపేట, మార్చి 11 ప్రభాతవార్త:**



దమ్మపేట తహాశీల్దార్ లేకపోవడంతో మండల ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దమ్మపేట తహాశీల్దార్ బదిలీ కాబడిన మూడు నెలలకు పైగా కావడంతో అప్పటినుండి స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కొత్త తహాశీల్దార్ లేక పోవడంతో పలు ప్రధాన పనులు పెండింగ్‌లో ఉంటున్నాయి. ముఖ్యంగా ప్రజల భూ సమస్యలు, వివిధ ధృవీకరణ పత్రాలు కోసం, రైతులు తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకునేందుకు, 1బి అడంగళ్ళు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం, పింఛను దారులకు అవసరమైన ధృవీకరణ పత్రాలు సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో ఎక్కువ భూభాగంగా ఏజెన్సీ ప్రాంతం అవడంతో గిరిజనుల భూమి రిజిస్ట్రేషన్‌లకు సమయం ఎక్కువ పడుతుండటంతో అనేక అవస్థలు పడుతున్నారు. డిప్యూటి తహాశీల్దార్ వాణి ఇంచార్జి బాధ్యతలతో కొన్ని పనులు అవుతున్నప్పటికి రైతులకు అవసరమైన భూ సమస్యలు సైతం పెండింగ్‌లో పడుతున్నాయి. పూర్తిస్థాయిలో అనిన పనులు కావాలన్నా, ప్రస్తుతం విద్యార్థులు అన్ని ప్రవేశ పరీక్షలకు అవసరమైన భూ సమస్యలు సైతం పెండింగ్‌లో ఉన్నాయి. పూర్తి స్థాయిలో అన్ని పనులు కావాలన్నా, ప్రస్తుతం విద్యార్థులు అన్ని ప్రవేశ పరీక్షలకు అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం మీ సేవా కేంద్రాల్లోనూ దరఖాస్తులు చేసుకున్నారు. ఈ పరిణామాల మధ్య ప్రజలు తీవ్ర ఆవేదనకు గురౌతున్నారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా ఫలితం లేకుండా పోయింది. తక్షణమే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దమ్మపేట మండలానికి కొత్త తహాశీల్దార్ నియమించి ప్రజలకు ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

### -ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, మార్చి 11 ప్రభాతవార్త:**



అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె రూ.1.49కోట్లతో చేపట్టిన సిసి రోడ్డు పనులకు భూమి పూజలు చేశారు. మండలంలోని జమేదారుబంజరలో రూ.7.50లక్షలతో, పార్కెలగండిలో రూ.31.80లక్షలతో, బలరాజుగూడెంలో రూ.33.80లక్షలతో, జగ్గారంలో రూ.44.80లక్షలతో, అంకంపాలెంలో రూ.2.80లక్షలతో, ఆర్లపెంటలో రూ.23.50లోలతో చేపట్టిన సిసి రోడ్ల పనులకు కొబ్బరి కాయ కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం కృషిచేస్తుందని ఇందులో భాగంగానే ఇటీవల ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించడం జరిగిందని అన్నారు. అభివృద్ధికి కేరాఫ్‌గా అశ్వారావుపేట నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే నా బాధ్యత అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా పలు గ్రామాల్లో పర్యటించిన ఆయన ప్రతీ ఒక్కరికి ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి కష్టసుఖాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఎఎంసి చైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## మండలంలో రూ.1,49,20,000 పనులకు శంఖుస్థాపనలు

**దమ్మపేట రూరల్ ,మార్చి11 ప్రభాతవార్త :**



మండలంలో ఒక కోటి తొమ్మిది లక్షల ఇరవై వేల రూపాయల సిసి రోడ్డు పనులకు అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం భూమి పూజలు చేశారు.మండలంలోని జమేదారు బంజర , పార్కలగండి, అంకం పాలెం, జగ్గారం, బాలరాజు గూడెం, ఆర్లపెంట , పూసుగూడెం తదితర గ్రామాల్లో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిద గ్రామాల్లో ఇటీవల కాలంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు.. శుభ కార్యాలు జరిగిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంబల కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శుక్రవారం ఏకుల పోతమ్మ తిరునాళ్ళు ప్రారంభం

**దమ్మపేట, ఏజెన్సీ ,మార్చి 11 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మొద్దులగూడెం క్రాస్ రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ ఏ కుల పోతమ్మ అమ్మవారి దేవస్థానము నందు 14వ తేదీ శుక్రవారం తిరునాళ్ల మహోత్సవము ప్రారంభించి మూడు రోజులు పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ భాస్కరరావు తెలిపారు. తిరునాళ్ల మహోత్సవ సందర్భంగా తెల్లవారుజామున అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ పర్యటన తదుపరి కలశ స్థాపన, అఖండ ప్రజ్వాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 ,16వ తేదీలలో ఆలయంలో పూజా కార్యక్రమాల అనంతరం అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందనారు. అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమం సందర్భంగా మండల పరిధిలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డ భాస్కరరావు తెలిపారు.

## నేటి నుండి జగదాంబ లింగేశ్వర తిరునాళ్ళ ఉత్సవాలు

**దమ్మపేట రూరల్ ,మార్చి 11 ప్రభాతవార్త :**



నేటి నుండి శనివారం వరకు అనగా 12 వతేదీ నుండి 15వ తేదీ వరకు మండల పరిధిలోని నాచారం గ్రామంలో తిరునాళ్ళ మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. శ్రీ లక్ష్మీ నారసింహ జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి వారి జాతరకు గత కొన్ని సంవత్సరాలుగా విశేషమైన ఆధరణ లభిస్తుందని , కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ఈ ఆలయం ప్రసిద్ధి చెందిందని స్థానిక భక్తులు చర్చించుకుంటున్నారు. సత్తుపల్లి లోని ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల చే ,హైదరాబాద్ జబర్దస్ టీమ్ , ప్రముఖ గాయనీ గాయకుల అవార్డులు పొందిన చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు ,సంగీత విభావరి వంటి కార్యక్రమాలతో అలరించనున్నట్లు కమిటీ బృందం పేర్కొన్నారు. నాచారం లో ఎత్తైన కొండపైన ఉన్న లక్ష్మీ నరసింహస్వామి ని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలిరావడం విశేషం.

# అధికారులూ.. రహదారి మార్గానికి నిధులు కేటాయించరూ

**15 గ్రామాల ప్రజలకు అందుబాటు..నిధుల మంజూరీ కోసం నిరీక్షణ**

**కొన్నేళ్లుగా ఇబ్బంది పడుతున్న వైనం**

**చెక్ డాం ఏర్పాటుతో రహదారి మార్గం లో వరద నీరు**

*కారేపల్లి, ప్రబాతవార్త, మార్చి 11*



క్తొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో ప్రజలు కాలినడకన ప్రయాణిస్తున్న క్రమంలో ఇటీవల కాలంలో అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇటు సింగరేణి మండల పరిధిలో రహదారి మార్గాన్ని మట్టిరోడ్డుగా ఏర్పాటుచేసారు. అయితే పూర్తిస్థాయి నిదులు లేకపోవడంతో రహదారి మార్గం పూర్తికాలేదు ఇది ఇలా ఉంటే ఇటీవల బుగ్గ వాగులో చెక్ డాం ఏర్పాటు చేయడంతో వరద నీరు పూర్తిగా రహదారి మార్గాన్ని ముంచేత్తుతుంది. దీనికి సంబంధించిన వివరాలు.. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన గ్రామాల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తున్నామని తెలుపుతున్న ఐటిడిఎ మండల కేంద్రానికి 7 కిమీ దూరంలో గల రహదారి మార్గానికి నిధులు మంజూరి చేయడంలో వట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కొన్నేళ్లుగా ఈ రహదారి మార్గానికి బిటి వేస్తారని ఆశిస్తున్న బాదిత గ్రామాల ప్రజలకు నిరాశే మిగులుతుంది. దీనికి సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి.. సింగరేణి మండలం పేరుపల్లి పంచాయతీ జమాళ్లపల్లి సమీపంలో గల అంతర రహదారికి బిటి నిర్మాణం చేపడితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో రెండు నియోజకవర్గాలను కలిపే అంతరరహదారి మార్గానికి బిటి నిర్మాణం ఏర్పాటుచేస్తే 15 గ్రామాల ప్రజలకు రహదారిసౌకర్యం ఏర్పడనుంది. గత 50 ఏళ్లుగా ఈ రహదారి మార్గం ఉన్నా కాలిబాట ద్వారానే ప్రజలు ద్విచక్రవాహనాలు, సైకిళ్ల ద్వారా రాకపోకలు కొనసాగిస్తున్నారు. రెండున్నరకిలోమీటర్ల ఈ మార్గం, వైరా, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాలను స్వల్పదూరంతోనే మహబూ బా బాద్ ప్రధాన రహదారి మార్గానికి చేరుకునే అవకాశం ఉంటుంది. సింగరేణి మండలం పేరుపల్లి, ఇల్లందు మండలం రేపల్లెవాడలకు విస్తరించి ఉంది. ఉమ్మడి జిల్లాలో ఉన్నపుడు రేపల్లెవాడ ముకుందాపురం గ్రామాల ప్రజలు ఈ రహదారి మార్గం ద్వారా కారేపల్లి సంతకు వచ్చి తమకు కావాల్సిన నిత్యావసర వస్తువులు కొనుగోలు చేసుకుని రాకపోకలు కొనసాగించ వారు. అదేవిధంగా సింగరేణి మండలం పేరుపల్లికి చెందిన రైతులు పొలాలు వేలు ఈ రహదారి మార్గం ప్రక్కనే సాగు చేస్తున్నారు దీనికిసంబంధించి పేరుపల్లి మాజీ గ్రామసర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు చొరవతో గ్రావెల్ ఏర్పాటుచేసారు. అయితే ఈ ప్రాంతంలో బుగ్గవాగు దగ్గర వంతెన ఏర్పాటుచేస్తే రెండు ప్రాంతాల ప్రజలకు ప్రధానరహదారి మార్గం ఏర్పడుతుంది. దీనికి సంబం దించి పేరుపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇరుప్రాంతాలకు చెందిన రైతులు, వ్యవసాయ కూలీలకు ఈ రహదారి మార్గం ఎంతో సౌకర్యం కల్పిస్తుందన్నారు గత కొన్నేళ్లుగా ఈ మార్గాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో పంచాయతీ చొరవ తీసుకుని గ్రావెల్, మధ్యలో పైపులు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ప్రతి నిత్యం ఈ మార్గం ద్వారా 15 గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్తూ ఉంటారు అధికారులు స్పందించి బుగ్గవాగుపై వంతెన నిర్మాణం పూర్తిచేయడంతోపాటు రహదారి సౌకర్యం కల్పించాలని కోరారు.

# పల్లె సీమల ప్రగతే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**రూ 9.10 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ముచినిపర్తి లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన**

**48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**ఒకే రోజు మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

*చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త :*



జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పల్లె సీమల ప్రగతే లక్ష   ్యంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండలంలో మంగళవారం సుడిగాలి పర్యటన చేసి రూ 9.10 కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేసి , మండలాన్ని అభివృద్ధి పథంలో నింపేందుకు శ్రీకారం చుట్టారు. తొలుత మండలంలోని గోపాలపురం గ్రామంలో సిసి రోడ్డు , సైడ్ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గోపాలపురం నుండి శ్యాంనగర్ వరకు బీటీ రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎంపికైన ముచ్చినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముచినిపర్థి నుండి కొత్తపేట వరకు బీటి రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపకన, చల్లగరి గా, జూకల్, తిరుమలాపురం, నవాబుపేట, చింతకుంట రామయ్యపల్లి, బావు సింగ్ పల్లి , గాంధీనగర్, నైన్ పాక, చైన్ పాక, గ్రామాలలో ని ఎస్సీ కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన లు చేశారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ లో గ్రౌండ్ లెవెలింగ్ పనులకు శంకుస్థాపన, భావుసింగ్ పల్లి నుండి చెంచు కాలనీకి , వెంచరామి నుండి కురుమ పల్లి వరకు ఈ రోడ్డు మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచే స్తుందనీ చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు రూపొందించి అమలుపరుస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రధానంగా మహిళా సాధికారత కోసం ప్రత్యేక ఎజెండాతో ప్రభుత్వం ముందుకు సాగుతుందని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను సవరి స్తూ, ప్రజా ప్రభుత్వం స్వచ్ఛమైన పాలనను అందిస్తుందని గుర్తు చేశారు. అధికారులు నాయకులు, సమన్వయంతో పనిచేసి, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని కోరా రు. పనుల్లో నాణ్యత కొరవడితే పేక్షి   ంచేది లేద నీ హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరే వేసి పార్టీ అభివృద్ధి కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టేకుమట్ల, చిట్యాల మండలాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్షి   ్మ, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమాలలో తహసిల్దార్ హేమ, ఎంపీడీవో, ఎంపీ ఓ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, యూత్ మండల్ అధ్యక్షుడు కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, నవాబుపేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, పంచాయ తీరాజ్ డి ఈ , ఏ ఈ లు పాల్గొన్నారు.







## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### రేణుకా చౌదరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



*కారేపల్లి మార్చి 11 ప్రభాతవార్త*

కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు శ్రీమతి గారపాటి రేణుక చౌదరిని హైదరాబాద్ లోనీ నివాసంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంగళవారం కలసి సింగరేణి మండల అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ అభివృద్ధి గురించి చర్చించి వినతి పత్రం అందజేశారు. గ్రామాలలో సిసి రోడ్లకు రాజ్యసభ నిధులు కేటాయించాలని విన్నవించారు., కాంగ్రెస్ పార్టీలో పూర్వం నుండి కష్ట నష్టాన్ని భరించి పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను గుర్తింపు నివ్వాలని రాబోవే కాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి గుర్తింపునిచ్చి పార్టీ పదవులు ఇవ్వాలని కోరారు రేణుక చౌదరి కలిసిన వారిలో మాజీ సర్పంచ్ ధారావత్ భాద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు లావుడియా ఈరియా నాయక్, సీనియర్ పార్టీ నాయకులు గూగులోతు బిక్కులాల్, పార్టీ నాయకులు పూలసంబద్రం, వాంకుడోత్ సక్రు నాయక్, గూగులోత్ వీరన్న, హాలవథ్ రమేష్ గుగ్గులోతు రమేష్, లకావత్ కుమార్, తేజావత్ దనరాజ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ి ప్రహరీ నిర్మాణానికి మండేపూడి 50 వేలు వితరణ



*కారేపల్లి మార్చి 11 ప్రభాతవార్త*

సింగరేణి గ్రామంలో గంగమ్మ తల్లి గుడికి ప్రహరి గోడ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త మండేపుడి వెంకటయ్య ముందస్తుగా 50.000 యాభై వేల రూపాయలు గుడి నిర్వాహక కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మండేపూడి వెంకటయ్య మాట్లాడుతూ... చెరువు ఒడ్డున ఆహ్లాదకర వాతావరణం లో గంగా గుడి నిర్మాణం చేపట్టడం శుభకరం అని అన్నారు.గంగమ్మ దేవాలయ నిర్మాణానికి దాతలు ఆర్థిక సహాయం చేసి భక్తి భావం చాటుకోవాలని కోరారు .కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతి రావు.మేకల మల్లయ్య.యర్నాగి ముత్తయ్య. పాలిక కోటయ్య. తోకల సాయి.ఇమ్మడి సీతారాములు.చెవుల లక్షి   ్మ నారాయణ.తోగార శ్రీను.అదేర్ల రామారావు.జలగం ఉపేందర్. జంగా మదు.మేకల కుమార్. తది తరులు పాల్గొన్నారు

### 5వ రోజు ప్రశాంతంగా ఇంటర్ వార్షిక పరీక్షలు

*మహాదేవపూర్, మార్చి 11, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. గణితం, వృక్షశాస్త్రం పరీక్షకు జనరల్ విద్యార్థిని విద్యార్థులు 128మరియు ఒకేషనల్ 39 విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. కాగా 09 విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. కాగా ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ చంద్ర పలకల ప్రసాద్ డిపార్ట్మెంటల్ అధికారి బుర్ర రాజాబాబు తెలియజేశారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే

పెనుబల్లి, మార్చి 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని పాత అగ్రహారం తండా, పాత అగ్రహారం గ్రామాలలో రూ. 30 లక్షలు పంచాయితీకి మంజూరైన కోటి రూపాయల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యే రాగమయి ధన్యవాదాలు తెలిపారు. అలాగే సూరయ్య బంజర్ తండాలో ఒక కోటి నలభై ఆరు లక్షల ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో ఎమ్మెల్యే రాగమయి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్డిఓ రాజేంద్ర, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, తహశీల్దార్, ఎంపిడిఓ, సీడిపిఓ, స్పెషల్ ఆఫీసర్, హౌసింగ్ ఏఈ, ప్రభుత్వ అధికారులు, పెనుబల్లి మండల, పాత్ర అగ్రహరం, తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచి క్రమశిక్షణతో చదువుకోవాలి

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 11 :



విద్యార్థులు మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని, ప్రతిఅడుగు మీభవిష్యత్‌కు పునాధులు కావాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ దొడ్డి భద్రయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామంలోని శ్రీవిజ్ఞాన్‌స్కూల్ నందు నిర్వహించిన ఫేర్వెల్‌డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పరీక్షల్లో ఎటువంటి భయంలేకుండా రాసి మంచి మార్కులు తెచ్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరుప్రఖ్యాతలు తేవాలన్నారు. తొలుత జ్యోతిప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, స్కూల్ కరస్పాండెంట్ ఎస్.సాంబశివరెడ్డి, ప్రిన్సిపాల్ రత్నకుమార్, టి.విజయభాస్కర్‌రెడ్డి, రజిత, కళ, ధనలక్ష్మి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసును కత్తితో పొడిచిన దొంగ

**- సత్తుపల్లిలో అంతర్రాష్ట్ర దొంగ బీభత్సం**

సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త :

ప్రజలకు రక్షణ కవసంగ ఉంటున్న పోలీసులు ను సైతం అంతర్రాష్ట్ర దొంగ కత్తితో పొడిచి సత్తుపల్లిలో బీపత్సం సృష్టించిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. సత్తుపల్లి బస్టాండ్ లో అంతరాష్ట్ర దొంగ అనుమానాస్పదంగా ఉండటంతో గుర్తించిన ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ చూసి దొంగ పరార్ అవటంతో వెంబడించిన కానిస్టేబుల్ నరేష్ ను దొంగ అడ్డు తగిలి కత్తితో దాడి చేసి కానిస్టేబుల్ గాయపరిచటం జరిగింది. ఈ కత్తి దాడిలో కానిస్టేబుల్ నరేష్ తలమీద భుజం మీద గాయాలు అవటంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిర్వహించి అనంతరం మెరుగైన



వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి పంపించి చికిత్స చేస్తున్నారు. కానిస్టేబుల్ నరేష్ అంతరాష్ట్ర దొంగ కత్తిపోట్లకు గురవటంతో ఆయన్ను మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలో చికిత్స నిర్వహిస్తున్నామని ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు సిఐటి కిరణ్ తెలిపారు. కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసి పరారైన అంతర్రాష్ట్ర దొంగ ఎన్టీఆర్ జిల్లా చాట్రాయి గ్రామానికి చెందిన సురేంద్ర గా పోలీసులు గుర్తించి అతన్నే పట్టుకోడానికి ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త :



సింగరేణిలో 11 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల పనిచేస్తున్నప్పటికీ వారి వేతనాల్లో ఎదుగు బోదుగు లేదని టి యు సి ఐ అనుబంధ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ సావలి కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు ఆమర్లపూడి శరత్ అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం వారు అందజేయడం జరిగింది. అనంతరంవారు మాట్లాడుతూ సింగరేణిలో ఒక పర్మినెంట్ కార్మికుడుకు ఇచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారని ఈ కార్మికులకు తక్కువ జీతాలు ఇవ్వడం వల్లనే సింగరేణి లాభాలు వస్తున్నాయని అన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు పచ్చడి మెతుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే కుటుంబం ఒకేగమ్యం ఒకే లక్ష్యం పెద్దపెద్ద నినాదాలు ఇస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రాక్టు కార్మికులకు 30 ఫిట్మెంట్ ఇచ్చిందన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇది వర్తించలేదన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గారు జీతాలు పెంచుతానని మేనిఫెస్టోలో పెట్టారని అన్నారు. 14 నెలలు దాటిన కార్మికుల వేతనాలు పెంచకపోవడం బాధాకరమైన అన్నారు. ఈనెల 12 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో కార్మికుల జీతాలు పెంచే విధంగా కోల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు అయ్ ఎమ్మెల్యే లకి విజ్ఞప్తి చేశారు.

## శైలో బంకర్ నుంచి కాపాడండి

**- రైలు పట్టాలపై చిన్న పిల్లలు నిరసన**

సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త :



సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులలో లభ్యమవుతున్న బొగ్గును రైలు ద్వారా రవాణా చేయడానికి ఏర్పాటు చేసిన సైలో బంకర వల్ల దుమ్ము ధూళి తో వివిధ రకాల వ్యాధులు సోకుతున్నాయని మాకు న్యాయం చేయాలని గత కొన్ని రోజుల నుంచి అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీకి చెందిన వాసులు నిరాహార దీక్షలు చేస్తున్నారు. మంగళవారం రైలు పట్టాల మీద చిన్న పిల్లలు తో వినూత్న ప్రదర్శన చేసి సింగరేణి డౌన్ డౌన్ సైలో బంకర్ తొలగించాలి అనే నినాదాలతో చిన్నారులు బైఠాయించారు. వీరితోపాటు పెద్దలు కూడా పిల్లలకు సహకరించటం తో కొద్దిసేపు రైలు లోడింగ్ రవాణాకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ప్రదేశం వద్దకు వచ్చి బాధితులతో చర్చలు జరిపి న్యాయం చేస్తామని సర్ది చెప్పడంతో వారు చేసిన ధర్నాను విరమించారు.

## సత్తుపల్లి వార్త

## మొబైల్ సెల్ షాప్ ప్రారంభించిన డాక్టర్ మట్ట

సత్తుపల్లి మార్చి 11 ప్రభాత వార్త :



సత్తుపల్లి పట్టణంలోని బాలాజీ థియేటర్ ఎదురుగా ప్రధాన రహదారి నందు శ్రీ వెంకటేశ్వర మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ షాపును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. మొబైల్ షాప్ యజమాని బి సారిక కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంకటేశ్వర మొబైల్స్ అండ్ ఎలక్ట్రానిక్ షాపును డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ చేతుల మీదగా ప్రారంభించి వ్యాపార రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగాలని డాక్టర్ దయానంద్ ఆకాంక్షించారు. షాపులో వివిధ రకాల కంపెనీలకు చెందిన సెల్ ఫోన్ లను డాక్టర్ దయానంద స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు పింగళి సామేలు కమల్ పాషా తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## సత్తుపల్లి జైలు నుంచి రిమాండ్ ఖైదీ పరార్

సత్తుపల్లి మార్చి 11 ప్రభాతవార్త :



సత్తుపల్లి సబ్ జైలు నుంచి రిమాండ్ లో ఉన్నఖైదీ పోలీసులు కళ్ళు కప్పి మంగళవారం ఉదయం పరారైన సంఘటన వెలుగు చూసింది. పోలీసులు అందించిన సమాచారం ప్రకారం అశ్వరావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన పెంద్ర రమేష్ భార్యపై హత్యాయత్నం చేసిన కేసులో గత నెల మూడో తేదీన రిమాండ్ ఖైదీగా సబ్ జైల్లో చేరాడు. మంగళవారం ఉదయం సబ్ జైలు నుంచి బయటకు వచ్చిన కొద్దిసేపటికి పోలీసుల కళ్ళు కప్పి జైలు గోడ మరియు ఏసీబీ కార్యాలయం మధ్యలో నున్న చెట్లు మధ్య నుండి అర్బన్ పార్కులోకి ప్రవేశించి ఖైదీ రమేష్ పరారైనట్లు ప్రచారం జరుగుతుంది. ఖైదీ పోలీసులు కళ్ళు కప్పి పరారైన విషయం సోషల్ మీడియాలో హల్చల్ చేయటంతో ఈ సంఘటన సత్తుపల్లిలో హార్ట్ టాపిక్ గా మారింది. జైలు పోలీసులు గుట్టు సప్పుడుగా కాకుండా రమేష్ కోసం గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఫలితం దక్కలేదు. రమేష్ కోసం పోలీసులు అర్బన్ పార్కు లోకి సాయంత్రం వరకు గాలించిన పరారైన ఖైదీ ఆచూకీ లభించలేదు. ఈ విషయం గురించి జైలు అధికారుల కోసం ప్రయత్నించగా వారు స్పందించలేదు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబాట

వేంసూర్,మార్చి 11,ప్రభాతవార్త:



వేంసూర్ మండలం లింగపాలెం గ్రామంలో ఖమ్మం జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసాచారి సత్తుపల్లి డి ఈ ఎల్ రాములు ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పొలంబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేసవి కాలం దృష్ట్యా విద్యుత్ వాడకం పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సీ శ్రీనివాస చారి సూచించడం జరిగింది. అలాగే వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లో తప్పనిసరిగా అమర్చుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. లింగపాలెం గ్రామంలో కొత్తగా సబ్ స్టేషన్ నుంచి ఏర్పాటు చేస్తున్న 2.5 కే యం33 కె.వి లైన్ ను కూడా అధికారులు పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి ప్రసాద్ బాబు ఎంసురు ఏఈ జి అంకారావు విద్యుత్తు సిబ్బంది రైతులు హాజరయ్యారు.

# మంగాపురం మేజర్‌కు వారబందీ విధానంను రద్దు చేయండి

**-నిరంతరం సాగునీరు సరఫరా చేయండి**

**-మంత్రి శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందచేసిన సిపిఎం నేతలు**

*నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

మంగాపురం మేజర్‌కు సాగునీటి సరఫరాలో వారబందీ విధానంను రద్దు చేసి నిరంతరాయంగా సాగునీటి సరఫరా చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సన్నరకం ధాన్యంకు రూ.500లు బోనస్ వెంటనే ఇవ్వాలని అనాసాగరం సిపిఎం గ్రామశాఖ డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం అనాసాగరం గ్రామ పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అనాసాగరం సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నున్నా మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో నాయకుల బృందం కల్సి వినతిపత్రంను అందచేసారు. అనాసాగరం గ్రామంలో మంగాపురం మేజర్ కింద పంటలు సాగు చేసుకుంటున్నామని వారు చెప్పారు. సాగునీటి సరఫరాకు వారబందీ విధానం అమలు చేయడం వలన కాలువ చివరి భూములకు సాగునీరు



అందక పంటలు ఎండిపోతున్నాయని వారు చెప్పారు. వరి, మొక్క జొన్న తదితర పంటలు పొట్టదశలో ఉన్నాయని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. వారబందీ విధానాన్ని వెంటనే రద్దు చేసి నిరంతరం సాగునీరు అందించాలని వారు చెప్పారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.500లు బోనస్‌ను వెంటనే రైతులకు చెల్లించాలని వారు కోరారు. ఈ విషయమై స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆయకట్టు క్రింద ఒక్క ఎకరం పంట ఎండినా తనదే బాధ్యత అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎడ్ల తిరుపతిరావు, నున్న లక్ష్మయ్య, టి.అప్పారావు, రంగారావు, పి.వెంకటేశ్వర్లు, జి.వెంకటేశ్వర్లు, చిర్ర నారాయణ, టి.వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు ప్రారంభం

*నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంత వరకు ఎటువంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు రిలే నిరసన దీక్షలు ప్రారంభించారు. ఈ రిలే నిరసన ధీక్షలు చేపట్టిన నాయకులకు కార్యకర్తలు పూలమాలలు వేయడంతో దీక్షలు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మాదాసు వెంకన్న మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా



ప్రభుత్వం గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3లతో సహ అన్నిరకాల ఉద్యోగ నియామకాలను ప్రభుత్వం చేపట్టాలని చూడటం మంచి పద్ధతి కాదని ఆయన చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేస్తానని హమీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహామీని విస్మరించి మాదిగలను నష్టపర్చే విధంగా వ్యవహరిస్తున్నరని ఆయన ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్‌లను విడుదల చేయాలని, లేని యెడల మాదిగల ఆగ్రహానికి ప్రభుత్వ గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ నిరసన దీక్షా శిబిరంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా, మండల

నాయకులు తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ సురేష్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, వడ్లమూడి ప్రసాదు, విహెచ్‌పి జిల్లా నాయకుడు కట్టెకోల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన దశాబ్దాల కల

**తాడిచర్ల భూపాలపల్లి రహదారికి నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ**

*మల్హర్ రావు, మార్చి 11, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తాడిచర్ల ప్రజల చిరకాల కోరిక నేటికీ నెరవేరింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేరు చెబితేనే ఉలిక్కిపడే తీవ్ర నక్సలు ప్రభావితం మండలం గా పేరు పొందిన తాడిచర్ల. చుట్టూ నాలుగు వైపుల నీటితో వర్షాకాలం వచ్చిందంటే జలదిబ్బంధంలో కొనసాగే తాడిచర్ల రోజులు గడిచే కొద్దీ బాహ్య ప్రపంచంతో సంబంధాలు మెరుగుపడుతూ ఇప్పుడిప్పుడే ప్రభుత్వ కార్యాలయాలు, సమాచార వ్యవస్థ మెరుగుపడి ముందుకు సాగుతున్న తరుణంలో జిల్లా కేంద్రమైన భూపాలపల్లి పట్టణానికి దూర భారాన్ని తగ్గిస్తూ కిషన్ రావు పల్లి మీదుగా అడవి ప్రాంతం గుండా డబల్ రోడ్డు నిర్మాణానికి 33.70 కోట్ల నిధులు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో ఎప్పుడెప్పుడా అని మండల ప్రజలు కలలు కంటున్న రోజు రానే వచ్చింది. జిల్లా కేంద్రమైన భూపాలపల్లికి కాటారం మీదుగా వెళ్లాలంటే 50 కిలోమీటర్ల దూరం



ఉండగా సరియైన బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా అవస్థ పడుతున్నారు. గడచిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గెలుపొందిన వెంటనే రోడ్డు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అట్టి హామీకి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తీర్చారు. ఈ శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాణాసంచాక పేల్చి ఘనంగా సంబరాలను నిర్వహించారు. అదేవిధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖామంత్రి వృద్ధుల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు దండు రమేష్, తాడిచర్ల సొసైటీ చైర్మన్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితల రాజయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహలరావు, జిల్లా యువ నాయకులు మందల రాహుల్, పెద్ద తుండ్ల గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల వెంకటస్వామి, విష్ణువర్ధన్, ఆడవాల మహేష్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## భీమ్ దీక్షను విజయవంతం చేయండి



*కామేపల్లి, మార్చి 11 ప్రభాత వార్త:*

భీమ్ దీక్ష విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను కామేపల్లి మండలం కొత్త లింగాల లో మంగళవారం ఆవిష్కరించారు.నేలకొండపల్లి మండలం లోని బౌద్ధ స్తూపం వద్ద"భీమ్ దీక్ష" కార్యక్రమం ఉమ్మడి ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించడం జరుగుతుందని చిప్పలపల్లి శ్రీనివాసరావు, ఆదూరి ప్రసాద్,పాలె మధు, సిహెచ్ మధు ఈ సందర్భంగా తెలిపారు. రిటైర్డ్ ఐపీఎస్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.కామేపల్లి మండలం లోని బుద్ధుడు, అంబేద్కర్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని భీమ్ దీక్షను విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## నరేంద్రబాబు మృతికి బ్రహ్మయ్య నివాళి



*నేలకొండపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:*

రాజేశ్వరపురం గ్రామానికి చెందిన వడ్లమూడి నరేంద్రబాబు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లిమండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెళ్ళి మృతుడు నరేంద్రబాబు భౌతికకాయంను సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వరపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు దండా రంగయ్య, జటంగి వెంకటేశ్వర్లు, వడ్లమూడి ఏసు, వడ్లమూడి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురంలో రామలింగేశ్వర స్వామికి పూజలు

*కామేపల్లి, మార్చి 11 ప్రభాత వార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం గ్రామంలో పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పురోహితులు తంబళ్ల శాస్త్రి శర్మ, అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య, మండల అధ్యక్షులు రాయల వీరన్న, మండల యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు చల్లా వీరన్న, దేవేండ్ల కొండ పాల్గొని పూజలు నిర్వహించారు. మండలంలో ప్రజలందరూ సుఖశాంతులతో సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని,స్వామివారి కరుణ కటాక్షాలు ఉండాలని పూజలో స్వామి వారిని కోరుకున్నట్లు వారు తెలిపారు.తీర్థ ప్రసాదాలు ఉత్సవ కమిటీ సభ్యులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, జన్నారపు లింగయ్య,దండుగుల దేవేంద్ర, బానోత్ నరసింహ నాయక్, శబరినాథ్, మేకల మల్లికార్జున్ రావు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

